ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 21-09-2025 పేజీలు : 16



రైతులను నిండా ముంచింది

## కాంగ్రెస్ ప్రభుత్వం..

చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే

16 లో..




- దేవుడి భూములపై న్యాయపోరాటం గట్టిగా చేయండి
- న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదు
- ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశంలో మంత్రి సురేఖ
- ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని ఆదేశం
- ఎండోమెంటు భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాలి
- రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి సురేఖ

# దేవుడి భూములు కబ్జా చేస్తే

# పీడీ యాక్టు పెట్టాలి..

**వరంగల్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయాలని, అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు . శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ ఎండోమెంటు కేసుల విషయంలో న్యాయవాదులతో  ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని ఎండోమెంటు శాఖ అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు.

మిగతా 14లో...



నా ఎజెండా నియోజకవర్గ

## అభివృద్ధి మాత్రమే

ఎమ్మెల్యే కడియం

- 21నెలల్లో 1026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా
- రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తా
- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ కలసిరావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ  కేంద్రాలలోని రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి  ముఖ్య అతిథిగా హాజరయ్యారు.  ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 34 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 34 లక్షల 03 వేల 944 రూపాయల విలువగల చెక్కులను...

మిగతా 3లో...



## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలును ఆపబోమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి  కేఆర్ నాగరాజు తెలిపారు. శనివారం ఐనవోలు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

4లో...

## ప్రకృతి పూజించే సాంస్కృతి తెలంగాణకే సొంతం

**ప్రధానోపాధ్యాయురాలు సరిత**



**తరిగొప్పుల సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి ):**
అక్కరాజుపల్లి గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సరిత రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లలిత పిల్లలతో కలిసి బతుకమ్మ ఆడారు. విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పాటలు పాడుతూ, ఉత్సాహంగా చుట్టూ తిరుగుతూ సందడి చేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పూలతో సజీవ సౌందర్యాన్ని ప్రతిబింబించే ఈ పండుగను విద్యార్థులలో భక్తి భావంతో పాటు సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు మహేందర్ ఉమేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు, రావణ వధ కార్యక్రమం



**పర్వతగిరి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయినీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఐన బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేయడం కోసం, పువ్వులను పూజిస్తూ ప్రకృతితో మమేకమై జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రతి సంవత్సరం పాఠశాలలో విద్యార్థులతో జరుపుకుంటామని, తెలంగాణ సాంస్కృతిక సంపద బతుకమ్మ పండుగ అని అన్నారు. పాఠశాల విద్యార్థులు చేసిన రావణాసురుని ప్రతిమ, రావణ దహనం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్, సుధాకర్ ఉపాధ్యాయులు యాకయ్య, మహేష్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను లైంగికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తికి రిమాండ్

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :**
వివాహితను లైంగికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చింతరాజు తెలిపారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని పాకాల గ్రామానికి చెందిన రాచకొండ కుమార్ (30) తండ్రి బిక్షం, ఓ వివాహితను చాలా రోజులుగా శారీరకంగా , మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నాడు. దీంతో కుమార్ పెట్టే ఇబ్బందులకు తట్టుకోలేక వివాహిత మహిళ ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. 13 వ తేది శనివారం రోజున కొడకండ్ల పోలీస్ స్టేషన్ లో ఆ వివాహిత మహిళా ఫిర్యాదు చెయ్యగా ఫిర్యాదుకు వెంటనే స్పందించిన ఎస్సై రాజు , కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు గ్రామంలోని పెద్దలతో పాటు బంధువుల నుంచి వివరాలు సేకరించారు. సాక్షాధారాల మేరకు కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కి తరలినట్లు ఎస్సై రాజు తెలిపారు.

# గ్రామ పంచాయతీ ముట్టడి కార్యదర్శికి వినతి పత్రం

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వికలాంగులు 6000 వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలకు 4000 రూపాయలు ఫించను పెంచి వాళ్ళని ఆదుకోవాలని లేకపోతే స్థానిక ఎలక్షన్లో వృద్ధులు ఒంటరి మహిళలు వికలాంగుల సత్తా ఏంటో చూపించడానికి సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. అదే విధంగా విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మా బాధలు పట్టించుకునే నాయకుడు లేడని మందకృష్ణ మాదిగ లేకుంటే తమ పరిస్థితి అధ్వానమని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను అమలు చేయాలని లేకపోతే రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య, వికలాంగుల మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, వికలాంగుల టౌన్ అధ్యక్షులు మీర్జా ముస్తాక్,వైస్ ప్రెసిడెంట్ అంజలి,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నాయకులు కొలుగురి శ్రీకాంత్, చింతకుంట్ల సాయి, చింతకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా కొయ్యడ రాజు నియామకం



**తరిగొప్పుల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి:న్యూస్:**
హైదరాబాద్ గాంధీభవన్లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశంలో జనగాం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎంపీ చామళ్ళ కిరణ్కుమార్ రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రవణ్ రెడ్డి సమక్షంలోతరిగొప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి ఆదేశాల మేరకు, జిల్లా కోఆర్డినేటర్ సమక్షంలో తరిగొప్పుల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్గా కొయ్యడ రాజు నియమితులయ్యారు. ఈ సందర్భం గా కొయ్యడ రాజు మాట్లాడుతుకాంగ్రెస్ పార్టీపై నాకు ఉన్న విశ్వాసం, విధేయత జీవితాంతం నిలిచే నిబద్ధత. నాకు అప్పగించిన ఈ బాధ్యతను గుండె నిండా గౌరవంగా భావిస్తున్నాను. పార్టీ ఏ పని అప్పగించినా చిన్నదైనా, పెద్దదైనా హృదయపూర్వకంగా నిర్వర్తిస్తాను. పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తాను. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురేలా ఎల్లప్పుడూ శ్రమిస్తాను. నా శక్తి, సమయం, కృషి అంతా కాంగ్రెస్ పార్టీ గెలుపుకే అంకితం చేస్తాను" అని అన్నారు.

# వికలాంగుల హక్కులు కాపాడకపోతే

**- కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**

**- ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధు మాదిగ**



**నల్లబెల్లి /సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా, నల్లబెల్లి మండలంలో వికలాంగుల వృద్ధులు, వితంతువుల కోసం ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్ , వి హెచ్ పి ఎస్ నేతలు ముట్టడి చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏం ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ మాట్లాడుతూ, ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ను రూ.6000కు, ఇతర ఆశరా పింఛన్లను రూ.4000కు పెంచాలి. తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ.15000 వెంటనే మంజూరు చేయాలి. అలాగే బకాయిలతో సహా సమయానికి చెల్లింపులు జరగాలి అని పేర్కొన్నారు, కొత్తగా దరఖాస్తు చేసిన పింఛన్ దారులందరికీ దరఖాస్తు చేసిన తేదీ నుండి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హామీ ప్రకారం ప్రతి శాఖలో 4% ఉద్యోగ రిజర్వేషన్లు తప్పనిసరిగా భర్తీ చేయాలని, వికలాంగుల రోస్టర్లను సవరించాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించి, 4% బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఆర్టీసీ వ్యాపార సముదాయంలో 5% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలు, కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కూడా కల్పించాలని కోరారు. ఇవన్నీ అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని చింతం సిద్దు మాదిగ హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికి రత్నం మాదిగ, మాల మహానాడు జిల్లా నాయకుడు బట్టు సాంబయ్య, వి హెచ్ పి ఎస్. నాయకుడు ఈదునూరి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు పరికి పవన్, నాయకులు పోలేపాక అరుణ్, బొట్ల దయాకర్, ఎనుగందుల విజయ్, శ్రీశాంత్ జ్యోతి, లునావతి జ్యోతి, తారమ్మ, కవిత, సరూపా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే : ఎమ్మెల్యే కడియం

- 21నెలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా
- రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తా
- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ కలసిరావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 20 ( ప్రజాజ్యోతి ) :–** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రాలలోని రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 34 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 34 లక్షల 03 వేల 944 రూపాయల విలువగల చెక్కులను, 38మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 15 లక్షల 47 వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కొంత మంది రాజకీయంగా మాట్లాడకుండా వ్యక్తి గత విమర్శలు చేస్తూ అత్యంత నీచ స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి వారి వల్ల ప్రస్తుత రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 100పడకల అస్పత్రి నిర్మాణం జరగడం లేదా...., ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ ఆఫీస్ నిర్మాణం జరగడం లేదా...., ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ పనులు జరగడం లేదా...., గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగడం లేదా...., గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం జరగడం లేదా... ఇవేవి వారి కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు. నేను తప్పుడు పనులు చేయనని ఎవరి దగ్గరతల వంచనని స్పష్టం చేశారు. మళ్ళీ ఎమ్మెల్యే గా పోటీ చేసేది లేదని నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కలిసిరావాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. 21 నెలల్లోనే 1026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమేనని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం 3ఏళ్ళు ఉంటుందని, రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఉన్న చెడ్డ పేరును తొలగించి అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంగా పేరు తెస్తానని వెల్లడించారు. వినూత్న సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో నిరుపేద ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఆడ పిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 2నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, పేద ప్రజలకు సన్న బియ్యంతో కడుపు నిండుతోందని, 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ జరిగింది. రైతు భరోసా అందుతోందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గ్రామ గ్రామాన సిసి రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి




**వర్ధన్నపేట. సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో శనివారం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెన్షన్ లబ్ధిదారులు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు , చేయూత పెన్షన్ దారులు ఈ నిరసనలో పాల్గొని కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు రూ. 4,000 నుండి రూ. 6,000, వృద్ధులు, వితంతువులు , చేయూత పెన్షన్ దారులకు రూ. 2,000 నుండి రూ. 4,000 పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అంతేకాకుండా, నరాల బలహీనతతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000 ఇస్తామని కూడా వాగ్దానం చేశారని పేర్కొన్నారు. అయితే, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా పెన్షన్ల ఊసే ఎత్తకపోవడం పెన్షన్ దారులను మోసం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలోపే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రభాకర్ మాదిగ, బీహెచ్‌పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు బిర్రు హైమావతి, వీహెచ్‌పీఎస్ నాయకులు దుగ్యాల భాస్కరరావు, బిర్రు సుగుణ, గిరిగాని గట్టమ్మ, యాదమ్మ, బిర్రు కొమురమ్మ, బిర్రు యాకయ్య, బిర్రు సోమయ్య, బిర్రు అంజయ్య, జనపరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తోపుచెర్ల రంగారావు, తక్కలపల్లి కొమురరావు, పంతంగి యాదమ్మ, గిరిగోని యాకమ్మ, బోడపట్ల కొమురయ్య, బోడపట్ల కోమల రజిత, ఎలాబోయిన రామస్వామి, కుర్మాని ఓదేలు, దోలి శంకరయ్య, దొమ్మటి స్వామి, సుదనబోయిన సుజాత, ముంజాల రజిత తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పులలో భాజపా ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**తరిగొప్పుల :**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ గారి పుట్టిన రోజు సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆరోగ్య భారత్ లక్ష్యంగా తరిగొప్పుల మండలంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది లబ్ధిపొందారు. కంటి పరీక్షలు, గుండె సంబంధిత ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి తగిన మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామీణ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరగాలని మా భాజపా సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమాన్ని తరిగొప్పుల మండల బీజేపీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, మెడికవర్, శరత్ ఐ కేర్ వైద్య బృందాలు సేవలందించాయి. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, సేవా పక్షం జిల్లా కన్వీనర్ శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు బల్ల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎదిలి రామ్ నర్సింహారెడ్డి, రాజు చిలువేరి వెంకటేష్, కలకుంట్ల రాజేందర్ జొన్నగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర కళాశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 20:**బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పూలను తీసుకువచ్చి బతుకమ్మలను పేర్చి కళాశాల ప్రాంగణంలో పెట్టుకొని బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకనీ, అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇచ్చిందని అన్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా మహిళలందరూ తొమ్మిది రోజులపాటు వైభవంగా బతుకమ్మ పండుగ,జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ రాజశేఖర్, ఆనంద్, ప్రవీణ్, రాజు, సదానందం, భూపాల్ రెడ్డి, సురేష్, సమ్మయ్య, మమత, అనూష, నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్కరాజుపల్లి గ్రామంలో తడి, పొడి చెత్త అవగాహన కార్యక్రమం



**తరిగొప్పుల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :**అక్కరాజుపల్లి గ్రామంలో తడి, పొడి చెత్త పట్ల ఇంటింటి అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లోనే చెత్త వేరు వేరు సేకరించాలని, ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని, తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేయాలని, మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు స్పష్టంగా వివరించబడింది. సీజనల్ వ్యాధుల పట్ల కూడా అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రత్నా, గ్రామ కారోబార్ అక్తర్, మాల మహానాడు యువజన నాయకుడు మంచినీళ్ల హరి ప్రసాద్, రెయిన్బో యూత్ సభ్యుడు పలుచని హరి ప్రసాద్, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట. సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
ఐనవోలు: పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలును ఆపబోమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. శనివారం ఐనవోలు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, పెళ్లి ఖర్చులు భరించలేని పేద ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఐనవోలు మండలంలోని 27 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ?27,03,132 విలువైన చెక్కులను, 22 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ?6,82,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న ?8 లక్షల కోట్ల అప్పులను, వాటి వడ్డీలను చెల్లిస్తున్నప్పటికీ, పేదల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపలేదని కొనియాడారు.మహిళలకు, రైతులకు, పేదలకు అండగా.. మహిళలకు: మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ?500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం: రాష్ట్రంలోని పేదల ఆకలిని తీర్చాలనే సంకల్పంతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ?13,500 కోట్లు ఖర్చు చేసి 3.1 కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గృహ నిర్మాణం: పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ?22,500 కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా లభిస్తుందని హామీ ఇచ్చారు. రైతులకు: 64 లక్షల మంది రైతులకు ?8,600 కోట్లను రైతు భరోసా పథకం ద్వారా జమ చేశామని చెప్పారు. యూరియా కొరత విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, కేంద్ర ప్రభుత్వం సరైన సమయంలో యూరియాను దిగుమతి చేసుకోకపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని, అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఈ సమస్య పరిష్కారమైందని వివరించారు.అవినీతి రహిత పాలనసంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. పథకాల కోసం లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదలకు సంక్షేమం అందించే ప్రభుత్వంగా పని చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్వో విక్రమ్, ఎంపీడీవో నర్మదా, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, సీనియర్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులతో పాటు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచండి ప్రకృతిని కాపాడండి

## నేటి పిల్లలు రేపటి పెద్ద వృక్షం





**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
నర్సంపేట పట్టణం యందు జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు ఆధ్వర్యంలో జీవశాస్త్ర బోధికులు సిద్ద బోయిన స్వరూప విద్యార్థులచే టిష్యూ పేపర్‌బౌల్‌లోవిత్తనాలపెంపకంతయారీకార్యక్రమం,నిర్వహించగా ముఖ్య అతిథులుగా అటవీ శాఖ రేంజర్ అధికారి రవికుమార్ పాల్గొని వారు మాట్లాడుతూ నేటి విద్యార్థి దశలో పిల్లలు రేపటి భావి భారత పౌరులు గా సమాజంలో ఎన్నో ఉన్నత రూపాలలో అభివృద్ధి చెందుతున్నట్టు విత్తనం మొక్క పకృతి ప్రసిద్ధి గా చెంది వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించి ప్రస్తుతం అక్కడక్కడ వర్షాలు భారీగా పడుతూ భూకంప నష్టాల నుండి భూమిని పకృతిని కాపాడడం విత్తనం లక్షణం అట్టి విత్తనం భద్రతగా ఖర్చు లేకుండా వాడి పడేసిన పేపర్ ను బెలూన్ రూపంలో గుండ్రంగా చేసి పీచు మట్టిలో మొక్కను భద్రపరిచి నీరు, గాలి సూర్యరశ్మి సహాయంతో పెంచడం వృక్షముగా మార్చి పకృతి పెరుగుదలకు తోడ్పడే విధంగా చేస్తూ సమాజాభివృద్ధిలో భూగర్భ జలాలు అడవులు పెరుగుదలలో పకృతి మెరుగుదలకి తోడ్పడుచున్న విద్యార్థులను అభినందిస్తూ ప్రతి ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు పోడియం కాంతారావు, సిద్దబోయిన స్వరూప,వాణి,భాస్కర్,రాధిక, రాజమౌళి,రమేష్,రాజేష్,సురేష్ అరుణకుమారి, శీలం మల్లయ్య, కే స్వామి నిర్మల, నర్సంపేట ప్రభుత్వ అటవీశాఖ ఉద్యోగస్తులు వెంకన్న యోగేష్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట బస్టాండ్ పరిశీలించినఎమ్మెల్యే మాధవ రెడ్డి



**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట బస్టాండ్ ని వరంగల్ రీజినల్ మేనేజర్ విజయబాను తో కలిసి పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కొరకు మరియు బస్టాండ్ అభివృద్ధి కొరకు పలు సూచనలు, సలహాలు సూచించడం జరిగింది. వీటితో పాటు జల్లి, నెక్కొండ బస్టాండ్ లను కూడా పరిశీలించి వాటి అభివృద్ధికి పలు సూచనలు చేయడం జరిగింది.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో స్ఫూర్తి కార్యక్రమం




**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల అనుసార ప్రకారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ నేడు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (బాలికల) నర్సంపేట నందు స్ఫూర్తి కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్ఫూర్తి కార్యక్రమం గురించి ఈ విధముగా మాట్లాడినారు.పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు.విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలికానీ,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తెలుసుకోవాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట డాక్టర్ అరుణ్ చంద్ర , ఎం ఎల్ హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్,అందులో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ , సిసి నాగరాజ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు "పాదరక్షలు" వేసుకోను

**-భారతమాత సాక్షిగా దీక్ష చేపట్టిన జక్క చేరాలు యాదవ్**

**-దీక్షను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు కోలన్ సంతోష్ రెడ్డి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**




**సంగెం,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనత పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేంత వరకు పాదరక్షలు వేసుకోనని శనివారం రోజున మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా గొర్ల కాపరుల సెల్ అధ్యక్షుడు జక్క చేరాలు యాదవ్ దీక్ష చేపట్టారు.ఈ దీక్షను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళిప్రసాద్ రావు అధ్యక్షతన ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపి శాలువాతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం),కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శేషాద్రి,కౌన్సిల్ సభ్యుడు బుట్టి కుమారస్వామీ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్,పవన్ సాయి,నరేష్,తదితరులు పాల్గొన్నారు

# ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ సతి వియోగం

## ఘనంగా నివాళి అర్పించిన రాష్ట్ర జిల్లా నాయకత్వం

**నర్సంపేట/ప్రజాజ్యోతిః**
ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న నగర కార్యదర్శి మాలోత్ సాగర్ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వంగల రాగసుధ కనకం సంధ్య నాగెల్లి కొమురయ్య కుసుంబ బాబురావు మాస్ సావిత్రి గడ్డం నాగార్జున ముక్కెర రామస్వామి కొత్తకొండ రాజమౌళి సింగతి మల్లికార్జున్ తదితర నాయకత్వం పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కామ్రేడ్ నర్ర ప్రతాప్, కుమారుడు భరత్, కూతురు ఇందు లను ఓదార్చారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ అమరజీవి శ్రీమతి నర్ర విద్యులత ఆకస్మికంగా



అనారోగ్యంతో మరణించడం కామ్రేడ్ నర్ర ప్రతాప్ కుటుంబానికి పార్టీకి తీరని లోటని పార్టీ ఉద్యమాలకు ఆమె సహకారం మరువలేనిదని ఆమె ఆశయ సాధన కోసం సమ సమాజాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆమె అంత్యక్రియల్లో పార్టీ శ్రేణులు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు ఏరువాక సాగుబడి పై అవగహన

**-మండల వ్యవసాయ అధికారి వీరభద్రం**


**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతిః**
వివిధ పంటలలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో వివిధ పంటలు,జాతీయ ఆహార భద్రత పథకం క్రింద చేపట్టిన నేరుగా వరి సాగుచేయు ప్రదర్శన క్షేత్రంలు, కంది చిరుదాన్య మినికిట్స్ ప్రదర్శన క్షేత్రంలు శనివారం సందర్శించడం జరిగింది. తరువాత గట్టికల్ గ్రామంలో ఏరువాక సాగు-బడి కార్యక్రమం వీరభద్రం, వ్యవసాయ అధికారి, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి సమావేశంలో మరియు క్షేత్రసందర్శనలో ముఖ్యఅతిథిగా పి. సారంగం, కన్సల్టెంట్,జాతీయ ఆహార భద్రతా మరియు న్యూట్రిషనల్ మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా వారు పాల్గొని రైతుల క్షేత్రంలు సందర్శించి రైతులకు ప్రస్తుత పంటలలో సూచనలు, సలహాలు అందచేసినారు.ఈ ప్రోగ్రామ్ లో క్రాంతి మరియు సాయిప్రసాద్ వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు వరి, ప్రత్తి, కంది మరియు మొక్కజొన్న పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.వరి చిరు పొట్ట దశ లోపులో యూరియా 35 కిలోలుం%మీూా% 15 కిలోలు చొప్పున వేయాలి.వరి లో పై పాటుగా ఎలాంటి కాంప్లెక్స్ మరియు %ణూూ% ఎరువులు వాడకూడదు.వరిలో ఉల్లికోడు మరియు కాండము తొలుచు పురుగు గమనించిన యెడల కార్బోఫ్యురాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా ఫిప్రునిల్ గుళికలు 6 కిలోల ఒక ఎకరంకు చొప్పున పలుచగా నీరు ఉంచి వేసి అరికట్టాలి.వరిలో దోమకాటు ఆశించిన యెడల యూరియా ఎరువును సిఫారసు చేసిన దానికన్నా ఎక్కువగా వాడిన యెడల పురుగు ఉధృతి పెరుగును. ఇట్టి పురుగు ఆశించిన పొలమును అడపాదడపా ఆరబెట్టాలి. రెండు మీటర్లకు చొప్పున పాయలు తీసి మొక్క మొదట్లో పడునట్లు పురుగు మందులు పిచికారి చేయాలి. పురుగు ఉధ్ధృతి ఎక్కువగా ఉన్న యెడల డైనోట్ ప్యూరాన్ 80 గ్రాములు లేదా పై మెట్రో జైన్ 120 గ్రాములు లేదా ట్రై ఫ్లూమ్ జో పైర్యం ( %ూవఇఖశ్రీశీఅ%) 100 ఎంఎల్ ఏదైనా ఒక మందును ఒక ఎకరానికి చొప్పున పిచికారి చేసి అరికట్టవచ్చును.వరిలో అగ్గి తెగులు మరియు పాము పొడ తెగులు ఆశించిన పొలములో యూరియా ఎక్కువగా వాడిన యెడల ఇట్టి తెగులు ఉధ్ధృతి ఎక్కువగును. గట్లపై కలుపు లేకుండా చూసుకోవాలి. ఇట్టి తెగుళ్లను అరికట్టుకోవడానికి టేబుకోనాజోలుం ట్రై ఫ్లోక్సి స్ట్రోబిన్( నాటిఓ) ఎకరాకు 80 గ్రాములు చొప్పున పిచికారి చేసి అరికట్టవచ్చును.ప్రత్తి :-
భాస్వరం ఎరువులైన %ణూూ%,కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయకూడదు.పత్తి విత్తిన 20, 40 ,60,80 రోజులకి 4దఫాలుగా యూరియా 25-30 కిలోలు ం పొటాష్ 10 -15 కిలోలు కలిపి వేసుకోవాలి. ప్రత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు:-ప్రత్తి లో రసం పీల్చే పురుగుల కోసం నీలి, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున వాడాలి.పత్తిలో రసం పీల్చే పురుగులగు తామర పురుగు, పచ్చ



దోమ, పెను పురుగులను అరికట్టుటకు సల్ ఫోక్సా ఫ్లోర్ 150 మిల్లీలీటర్లు లేదా ఫీప్రోనిల్ 400 మిల్లీలీటర్లు లేదాఫ్లోనికామిడీ ( ఉలాల) 60 గ్రాములు ఎకరాకు చొప్పున ఏదైనా ఒక మందుకు వేప మందు 1500 పిపిఎం ఒక లీటర్ చొప్పున కలిపి పిచికారి చేసి అరికట్టవచ్చును.ప్రత్తి లో గులాబీ రంగు పురుగు ఉధృతి తెలుసుకొనుటకు ఎకరాకు 4 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చాలి.తొలిదశలో గ్రుడ్లు, చిన్న, చిన్న లార్వా లను చంపు మందులగు వేప సంబంధిత మందు %అవవఎశీఅశ్రీ, జష్త్రశ్రీశీతీశీజూఎతీఱజూష్త్రశీం, ాతీశీటవఅశీటశీం, ఠష్త్రఱశీఎఱఝతీఎ, ాబఱఅఖశ్రీజూష్త్రశీం%, ఇమామాక్టిన్ బెంజోయేట్ లాంటి మందులను మార్చి, మార్చి వాడాలి.ప్రత్తిలో కాయ కుళ్ళు మరియు ఆకులు ఎరుపు రంగులోకి మరియు పసుపు రంగులో మారడము గమనించిన ఎడల ఎకరాకు సి ఓ సి 600 గ్రాములుం ప్లాంటోమైసిన్ 40 గ్రాములు మరియు యూరియా నాలుగు కిలోలు మరియు మెగ్నీషియం సల్ఫేట్ రెండు కిలోల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి.మొక్కజొన్న :ఎకరాకు యూరియా 50కిలోలుం%మీూా% 15కిలోలు చొప్పున మొక్క జల్లు/జుట్టు వచ్చు దశ వరకు మాత్రమే పదనులో వేయాలి.ప్రస్తుతము అధికముగా వర్షం కురవడం వలన ప్రత్తి, మొక్కజొన్న మొదలగు మెట్ట పంటలలో నీరు నిలవకుండా బయటకు పంపించాలి. ఈ వర్షంలో ఎలాంటి సస్యరక్షణ మందులు, కలుపు మందులు మరియు రసాయనకేరువులు వాడకూడదు. వర్షాలు తగ్గిన తర్వాత యూరియా మరియు పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు వాడాలి.కంది పంటలో విత్తిన 45 రోజుల తర్వాత బాగా ఎత్తు పెరిగిన కంది పైరు కొసలు తుంచి వేయాలి. దీనివలన ప్రక్క కొమ్మలు పెరిగి దిగుబడి ఎక్కువగా వచ్చును. కంది పైర్లులో ఆకుముడిత మరియు మారుక మచ్చల పురుగు నివారణకు వేప నూనె ఎకరాకు ఒక లీటరు లేదా క్లోరంట్రా నిలిప్రోలు 60 మిల్లి లీటర్లు లేదా క్లోరో పైరిపాస్ అర లీటర్ చొప్పున ఏదైనా ఒక మందును పిచికారి చేసి అరికట్టవచ్చును.ఘన రూపంలో సాంప్రదాయంగా లభించు రసాయనిక ఎరువులగు డి ఏ పి మరియు యూరియా మొక్కల వినియోగ సామర్థ్యం చాలా తక్కువగా 20 నుండి 40% మాత్రమే ఉన్నందున, వీటికి బదులుగా ద్రవ రూపంలో

# వెంకటాపురంలో వెలసిన మావోయిస్టు కరపత్రాలు

**వెంకటాపురం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)** :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని టేకులబోరు-పాత్రాపురం రెండు గ్రామాల మధ్య ప్రధాన రహదారికి ఇరువైపులా శుక్రవారం ఉదయం మావోయిస్టు కరపత్రాలు వెలవడంతో స్థానికంగా కలకలం రేగింది.కేంద్ర కమిటీ పేరిట విడుదలైన ఈ కరపత్రాల్లో సిపిఐ మావోయిస్టు 21వ స్థాపన వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవ స్ఫూర్తితో నిర్వహించాలని మావోయిస్టు పార్టీ ప్రజలకు పిలుపునిచ్చింది.పార్టీని,పిఎల్ జిఏను ఐక్య




సంఘాలను విప్లవోద్యమాలను కాపాడుకుందామని కరపత్రాల్లో పేర్కొంది.ఖగార్ ఆపరేషన్ ను విఫలం చేసేందుకు విశాల ప్రజారాశు లను వర్గ పోరాటంలో గిరిల్ల యుద్ధంలో సమీకరిద్దాం..శత్రువుకు అభేద్యంగా పార్టీని తీర్చిదిద్దుకుందామని,విప్లమోద్యమ వెనకంజ స్థితిని అధిగమించే సమర్ధతలను పెంచుకుందామని పార్టీ శ్రేణులకు,పిఎల్ జిఏ బలగాలకు విప్లవ ప్రజా నిర్మాణాలకు,ప్రజానీకానికి సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందంటూ కరపత్రాల్లో పేర్కొంది.విషయం తెలుసుకున్న పోలీసులు మావోయిస్టులు వదిలిన కరపత్రాలను తొలగించారు.

# ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**నర్సంపేట/ప్రజాజ్యోతిః**తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగ సంబరాలు నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి నేతృత్వంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలతో దేవుళ్లను పూజిస్తాము. పూలనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ సంస్కృతి ప్రకారం ఈ వేడుకలను భూదేవి స్వరూపంగా పుట్టమను తీసుకువచ్చి ఐదు మెట్ల పీఠం తయారు చేసి బొడ్డెమ్మను ప్రతిష్టించి తొమ్మిది రోజులు వేడుక చేస్తారని ఆ తర్వాత రోజు నుండి బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమౌతాయి అని తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలు కొంత కనుమరుగవుతున్న వేళ పిల్లల సమక్షంలో ఈ వేడుకలు చేయడం వల్ల వారికి ఈ పండుగలు ప్రాధాన్యత తెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వేడుకలలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలుశోభ,ఉపాధ్యాయురాలుపద్మ,ఉపాధ్యాయ ులు రవీందర్,వెంకటేశ్వర్లు,అంగన్వాడి టీచర్ నల్లభారతి, గౌసియా, ఆయా సునీత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు క్యాతం తేజశ్రీ, కోమాండ్ల జ్యోతి,ఇమ్మడి మంజుల, సామల విజయ,గొల్లపల్లి జ్యోతి రాణి, బానోత్ వినోద, శిరీష, మేడిద లావణ్య, మంద సుమలత, పెరుగు కవిత, క్యాతం సౌమ్య, సరోజన, జిలుకర శోభ, పూజారి అశ్విని, భద్రమ్మ,కోమాండ్ల సుగుణ, చల్ల విజయ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# మాంటిస్సోరి హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**నర్సంపేట/ప్రజాజ్యోతిః**నర్సంపేట పట్టణంలోని మాంటిస్సోరి ముందస్తుగా బతుకమ్మ పండుగ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి వైభవంగా శనివారం ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు రంగురంగు పూలతో బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మాంటిస్సోరి చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతు మన తెలంగాణ పండుగ మన కాపాడుకోవాలన్నారు. తెలంగాణలో మహిళలు తొమ్మిది రోజుల పాటు ఎంతో వైభవోపేతంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. మాంటిస్సోరి హై స్కూల్ డైరక్టర్ ఎర్ర వెంకట్ రెడ్డి సార్ బతుకమ్మ పూల పండుగ పూలలాంటి సుకుమారమైనా ఆడ పడు -చుల పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి హై స్కూల్ డైరక్టర్ ఊర్మిల మేడం, అద్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ సీటు సాధించిన కొడకండ్ల గురుకుల విద్యార్థిని యమున



జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) : ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసిన నీట్ ఎంట్రన్స్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే పేరుగాంచిన గాంధీ మెడికల్ కాలేజీలో కొడకండ్ల మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్, జెసి(జి) కళాశాల విద్యార్థిని జె.యమున ఎంబిబిఎస్ సీటు సాధించింది. 2022 - 2024 విద్యా సంవత్సరంలో కొడకండ్ల టిజిఆర్ఎస్, జెసి (జి)కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ విద్యార్థిని సాధించిన గొప్ప విజయంగా పేర్కొన్నారు. ఇంతటి గొప్ప విజయానికి తోడ్పాటునందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని యమునను కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# తెలంగాణ ఉద్యమకారుల బస్సు యాత్రను విజయవంతం చేయండి

## వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి



చెన్నారావుపేట సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి): తెలంగాణ ఉద్యమకారులు అందరికీ నా యొక్క వందనాలు ముఖ్యముగా వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల నాయకులకు మరియు మండల కమిటీ అధ్యక్షులకు వివిధ అనుబంధ సంఘాలకు రాష్ట్ర నాయకులు మరియు మన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 21వ తేదీన వరంగల్ జిల్లా రూట్ మ్యాప్. 9 గంటలకు నెక్కొండ10 గంటలకు చెన్నారావుపేట11:30 నిమిషాలకు మొండ్రాయి12 గంటలకు గీసుకొండ (మచ్చాపూర్)12:30 నిమిషాలకు మండలం దుగ్గొండి (గిర్ని బావి)ఒంటిగంట 30 నిమిషాలకు నర్సంపేట్ అమరవీరుల స్థూపం రెండు గంటలకు ఖానాపురం రెండు గంటల 30 నిమిషములకు నల్లబెల్లి వరకు కొనసాగన ఉన్నది మన అధ్యక్షుడు సీమ సీనన్న బస్సు యాత్రలో పయనిస్తూ అన్ని మండలాలు తిరుగుతూ మనకు ఉద్యమ స్ఫూర్తి నింపి కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్తో బస్సు యాత్ర ప్రారంభం అవుతున్నదికావునఉద్యమకారులందరూ అన్ని మండలాలలో తయారుగా ఉండి మననాయకుడికిస్వాగతం పలకవలసి నదిగా నేను ఉద్యమకారులను వేడుకొనుచున్నాను మన మండలంలో జరిగే యాత్రను విజయవంతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి మన సత్తా చాట వలసినదిగా మనవి చేయుచున్నాను అందరూ ముక్తకంఠంతో తరలి రావలసినదిగా కోరుకుంటున్నాను.

# ప్రాధమికోన్నత పాఠశాల ఎల్లాయిగూడెంలోముందస్తు బతుకమ్మ సంబరాలు

చెన్నారావుపేట సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితంలో ,సంస్కృతి సంప్రదయలకు ,ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకొనేవేడుక బంధాలను ,అనుబంధాలనుగుర్తుచేస్తూ ప్రకృతిని ఆరాదిస్తూ ప్రపంచానికి చాటిచెప్పే పూలపండుగ పట్ల విద్యార్థులకు అవగాహన కోసం జరుపుకోడం జరగింది అన్నారు పాఠశాల హెడ్ మాస్టర్ అంగోత్ భద్రయ్య అలాగే తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉద్యమసమయంలో కుల మతాలకు అతీతంగా మారిన బతుకమ్మ పండుగ సంబరాలు 9రోజులు రేపటి నుండి జరగనున్నాయి రేపటినుండి పాఠశాలలకు సెలవులు కావడంతో 1నుండి8వ తరగతి వరకు ఉన్న బాలికలు బతుకమ్మను పేర్చుకొన్ని కట్టుబొట్టు తో అలంకరణతో వచ్చి చాలా సంతోషంగా ఉపాధ్యాయులతో కలసి సంబరాలుజరుపుకోవడంజరగింది.కార్యక్రమంలోహెడ్మాస్టర్అ



ంగోత్భద్రయ్యాపాటుటీచర్లుసత్యనారాయణ,రాణి,యాకయ్య,పావని,రాజు,స్వామి,అక్షయ,వనిత,రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ మోడల్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు




చెన్నారావుపేట సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి): చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మోడల్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు,కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేశారు. అనంతరం, బతుకమ్మ పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆటపాటలతో పాఠశాల ఆవరణలో సందడి చేశారు.అనంతరం సాయంత్రం పాఠశాల నుంచి బతుకమ్మలతో ఊరేగింపు గా వూళ్ళో కి వచ్చి పిల్లలు పెద్దల తో ఆట పాటల తో సందడి గా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పూల సువాసనలతో, పాటల హోరుతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్యాంకులను సందర్శించిన సీఐ..అబ్బయ్య





ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట/ నర్మెట్ట మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు డిసిసి బ్యాంకు లను నర్మెట్ట సిఐ అబ్బయ్య మరియు నర్మెట్ట ఎస్సై నగేష్ ల తో సందర్శించారు. అలారం సిస్టం, సి సి టీవీ కెమెరాలను పరిశీలించి అదనంగా సీసీటీవీ కెమెరాలను మరియు రాత్రిపూట సెక్యూరిటీ గార్డు ను పెట్టుకోవాలని, వినియోగదారులకి ఎలాంటి ఇబ్బందులు మరియు దొంగతనాలు జరగకుండా చూడాలని బ్రాంచ్ మేనేజర్లకు సూచించారు.

# నెక్కొండ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు



నెక్కొండ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి): నెక్కొండ బస్టాండ్ ఆధునికీకరణపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టి సారించారు. బస్టాండ్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయ్ భానుతో కలిసి నేడు బస్టాండ్ను పరిశీలించారు. బస్టాండ్లో సీసీ కెమెరాల ఏర్పాటు, రంగులు వేయడం, బస్టాండ్ ముందు ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ను పునరుద్ధరించడం వంటి అభివృద్ధి పనుల గురించి మాధవరెడ్డి వివరించారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలకు విజయ్ భాను సానుకూలంగా స్పందించారు. ఈ పనులను త్వరలో ప్రారంభించేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ లక్ష్మీ ప్రసన్న, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, లావుద్యా తిరుమల్, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్లు రావుల తిరుపతి రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, ఎన్ఎస్ యూఐ బోడ శ్రీకాంత్, బోడ ప్రవీణ్, ఉప్పల లక్ష్మణ్, బొడ్డుపల్లి యాదగిరి, బాధవత్ భీమన్న, ఉష్టిల్లపాటి రాజు, బొల్లెబోయిన సురేష్, లావుద్యా రమేష్, పసునూరి లక్ష్మీనారాయణ, దొమ్మటి నారాయణ, దూదిమెట్ల రాజమౌళి, రావుల రాజు, మండల కాంగ్రెస్ నాయకులు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షునిగా బొంగు ఐలయ్య నియామకం



రఘునాథపల్లి, సెప్టెంబర్20( ప్రజాజ్యోతి): తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రఘునాథపల్లి మండల అధ్యక్షునిగా నిడిగొండ గ్రామానికి చెందిన బొంగు ఐలయ్యను శనివారం నియమించారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లా డుతూ. తనపై ఎంతో నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ మాధవ్ కు,హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరకొండ సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన శక్తి వంచన లేకుండా బాధితులకు న్యాయం జరిగే విధంగా,మానవ హక్కులకు భంగం కలగకుండా హెడ్ వర్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున పోరాటం చేస్తానని అయన తెలియజేసారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఐలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వచ్ఛతే సేవా

**బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**



**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు, జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు వరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వాపురం హనుమాన్ టెంపుల్ బూత్ నెంబర్179 నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో సర్వాపురం పరిసర ప్రాంతాలలో గల హనుమాన్ టెంపుల్ లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.బీజేపీ పట్టణ నాయకులతో కలిసి చీపురు పట్టి హనుమాన్ గుడి ప్రాంగణంలో శుభ్రం చేశారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు.ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు."మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ ,బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, వరంగటి రాజ్ కుమార్ సీనియర్ నాయకులు కొనుగోటి రవీంద్ర చారి, ముత్యాము శ్రీనివాస్ , మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింటి విద్యాకుసుమం ఎలుకటి అరుణ్



**టేకుమట్ల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య కుమారుడు ఎలుకటి అరుణ్ ఎంబిబిఎస్ లో ప్రవేశం సాధించడం పట్ల అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ ఆరకొండ రాజయ్య, సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ హర్షం వ్యక్తం చేసి, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద దళితకుటుంబంలో పుట్టిన అరుణ్ అహర్నిశలు కష్టపడి చదువులో రాణించి నేడు ఎంబీబీఎస్ లో ప్రవేశం పొందడం చాలా సంతోషకరమని అని,అరుణ్ రానున్న రోజుల్లో పేద వర్గాలకు వైద్యం అందించే విషయంలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంబాల రమేష్,ఆరకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని సీబీఎస్ఈ సిలబస్‌పై ఎస్ఎఫ్ఐ ధర్నా




**నెక్కొండ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
మండలంలో ఒక ప్రైవేటు పాఠశాల యాజమాన్యం అనుమతి లేని సీబీఎస్ఈ సిలబస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తోందని ఆరోపిస్తూ, శనివారం స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆ పాఠశాల ముందు ధర్నా జరిగింది. ?గతంలోనే నెక్కొండ మండలంలో సీబీఎస్ఈ పాఠశాలలకు ఎలాంటి అనుమతి లేదని మాజీ మండల విద్యాధికారి ఒక సమావేశంలో స్పష్టం చేసినప్పటికీ, ఈ పాఠశాల అక్రమాలకు పాల్పడుతోందని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. గత సంవత్సరం నుంచే ఈ పాఠశాల సీబీఎస్ఈ సిలబస్ పేరుతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి భూనోత్ వినోద్ నాయక్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ మాత్రమే బోధించాల్సి ఉన్నా, యాజమాన్యం ప్రైవేటు సంస్థల నుండి సిలబస్‌ను తీసుకొచ్చి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మరియు ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ?ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక విద్యా శాఖ అధికారులు జోక్యం చేసుకున్నారు. ఈ విషయంపై త్వరలోనే విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు. విచారణలో పాఠశాల అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే, యాజమాన్యంపై చర్యలు తప్పకుండా తీసుకుంటామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్‌కు అండగా మాజీ డైరెక్టర్ ఆంజనేయులు

**లింగాల గణపురం, సెప్టెంబర్, 20 (ప్రజాజ్యోతి):-**
మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ డ్రైవర్లు జీడికల్ నుండి జనగాం వెళ్లే రోడ్డు తాత్కాలిక పనులకు సాయం కావాలని సంప్రదించగా జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు 10000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ రోడ్డు తాత్కాలిక పనులకు అడిగిన వెంటనే సహాయం అందించిన మాజీ డైరెక్టర్ ఆంజనేయులు రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు కృతజ్ఞతలు తెలియజేశారు.



# చేయూత వికలాంగుల పెన్షన్లు తక్షణమే పెంచాలి

**- వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలి**

**- ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి,వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు విహెచ్ పిఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చిగురు దేవేందర్ సీనియర్ నాయకుడు అల్లెపు రవి చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం చేపట్టారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి, వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ హాజరై మాట్లాడారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్),ఆరోగ్యశ్రీ పథకం సాధించిన ఉద్యమ పోరాట వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన అంశం, సిఎం అనుముల రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 5వ తేదీ లోపు వికలాంగులకు రూ.6 వేలు,వృద్ధులకు, వితంతువులకు రూ.4వేల రూపాయలు,చేయూత పెన్షన్ దారులకు అందరికీ రూ.4వేల రూపాయలు పెన్షన్ పంపిణీ చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కారని ఆరోపించారు.నేటికీ 22 నెలలుగడుస్తున్నా వృద్ధుల, వికలాంగుల,వితంతువులపట్ల ఏమాత్రం సోయిలేదని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వికలాంగులు వృద్ధులు వితంతువులు చేయుత పెన్షన్ దారులకు, పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు.నూతనంగా పెన్షన్స్ దరఖాస్తు పెట్టుకున్న/ ప్రతి దరఖాస్తుదారునికి పెన్షన్ మంజూరు చేయాలని, రక్తహీనత,కండరాలక్షీణత వ్యాధిగ్రస్తులకు ప్రతినెల రూ.15 వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్లపై మాట్లాడని ప్రతిపక్షాల రాజకీయ పార్టీలు.మౌనాన్ని వీడాలని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీల ముట్టడి చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్)చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి,పెన్షన్ దారులతో నూతన పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దరఖాస్తు దారులతో వందలాది మంది పెన్షన్ దారులతో ముట్టడి కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ మండల నాయకులు మెట్టు సుజాత, తైనవేని సరిత,అల్లెపు రవి, రెడ్డి ధనుంజయ్,చంటి సదానందం,రెడ్డి శంకర్, బీస్కుల రవి,వృద్ధులు,వితంతువులు ఇనుముల సమ్మక్క,గడ్డమీది భద్రమ్మ,చిట్టి సాంబయ్య, పలువాల కుమారస్వామి, సరోజన,గడ్డమీది నర్సమ్మ, ముంజ కొమరమ్మ,మైస రాజయ్య, మహమ్మద్ హసీనా బేగం, పుట్టపాక సమ్మక్క,మెట్టు లక్ష్మి,మద్దూరి కేతమ్మ,మహమ్మద్ మహబూబి, కోణాల సమ్మక్క, జంగిలి ఐలక్క,చెవుల వినోద, బోడ శంకరయ్య,చెవులఐలయ్య, వేల్పుల లింగయ్య,బూస శ్రీకాంత్, రెడ్డి భాగ్యలక్ష్మి,గడ్డమీదిమల్లమ్మ, బోడపోచమ్మ,గుర్రం భాగ్యలక్ష్మి, దొమ్మటి కనక లక్ష్మి,పర్వీన్ సుల్తానా,బైకని కొమురక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ లో సీట్ సాధించిన ప్రొబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని



గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్20:గణపురం మండల కేంద్రానికి చెందిన బొల్లి బాబు ప్రేమలత ల కూతురు బొల్లి భవ్య శ్రీ మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో 10వ తరగతి వరకు చదివి అనంతరం విద్యాన్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది కావున ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొని విద్యార్థినికి ఘనంగా శాలువాతో సన్మానించి మేమెంటో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ సార్ గారు మాట్లాడుతూ విద్యార్థిని కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకొచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు అభినందించారు ఇలాగే ప్రతి విద్యార్థిని కష్టపడి జీవితంలో తమ లక్ష్యాల్ని సాధించాలని కోరారు కార్యక్రమం లో మేనేజ్మెంట్ టీచర్స్ తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ముగిసిన బొడ్డమ్మ సంబురాలు



గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్20:గణపురం మండలం ధర్మారావు పేటలో తొమ్మిది రోజులుగా బొడ్డమ్మ వేడుకలు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహిళల పిల్లలు గ్రామ పెద్దల సమక్షంలోఅత్యంత భక్తి శ్రద్ధలతో ఆటపాటలతో సంబరాల నడుమ ముగిసాయాని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు పోతుల విజేందర్ సింగల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్ మత్స్య సంఘం అధ్యక్షులు ఆకుల రాజన్న గౌడ సంఘం అధ్యక్షులు నారగాని ఎల్లస్వామి గౌడ్ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు బాపని రాజయ్య అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కదారి బాబు సమితి సభ్యులు పనికెలా వసంత దూలం అన్నపూర్ణ బెనికె రాజు పనికెల శివకృష్ణ గందె ప్రకాష్ వాలా నర్సింగరావు బెతి రవీందర్ బెతి రవీందర్ సింగం రాజవిరు ఆరెందల శంకరయ్య ఆలేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారని వారు తెలిపారు.

## శరవేగంగా సాగుతున్న బుగులోని జాతర అభివృద్ధి పనులపై సమీక్ష

### కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగిన సమీక్ష



ప్రజాజ్యోతి ఉమ్మడి రేగొండ మండలం సెప్టెంబర్ 20: రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారు బుగులోని వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల వేగవంతం పట్ల కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు కాంట్రాక్టర్లతో కలిసి పర్యవేక్షించారు. తిరుమలగిరి శ్రీ శ్రీ శ్రీ భూగు లోని వెంకటేశ్వర స్వామి గుట్ట వద్ద జరిగే పనులను పరిశీలించే నేపథ్యంలో శనివారం గ్రామ కమిటీ సభ్యులు కాంట్రాక్టర్ లక్కం రాములు ప్రత్యేక పూజలు నిర్వహించగా,ఆలయ అర్చకులు కురుమాచలం వెంకటేశ్వర్లతో కలిసి స్వామివారి అభిషేకం అర్చనలుపూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గండ్ర సూచన మేరకు ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించాలని సూచన మేరకు ఇట్టి పనులను జాతర వరకు పూర్తిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందిస్తామని కాంట్రాక్టర్ లక్కం రాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మలవిజేందర్, జిల్లా నాయకులు గంగుల రమణారెడ్డి,బుగులోని జాతర చైర్మన్ రెంటాల వెంకటస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వర్లు యాట అశోక్ మామిడాల సందీప్ ఉకంటి రవీందర్ రెడ్డి మాచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు చేయూత పెన్షన్‌లు తక్షణమే పెంచాలి

- వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలి..
- ఏమార్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మండల ఇంచార్జ్ మాసాని గోపాల్ మాదిగ



సంగెం,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలను పెంచాలని వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత బీడీ కార్మికుల పెన్షన్లు 4000 రూపాయలు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 రూపాయలు అమలు చేయాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ లు మంజూరి చేయాలని ఏమార్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మాదిగ సంగెం మండల ఇంచార్జ్ మాసాని గోపాల్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం రోజున మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంగెం మండల అధ్యక్షులుదామెర కిషోర్ మాదిగ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి పిలుపులో భాగంగా వికలాంగులు మరియు చేయుత పెన్షన్ దారులతో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు చేరుకొని %ఎన్రూా వీ౼్రూా% మరియు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాటం ఆధ్వర్యంలో సంగెం కుంటపల్లి తిమ్మాపురం నార్లవాయి నల్లబెల్లి గ్రామాలలో గ్రామపంచాయతీకార్యాలయంముట్టడి నిర్వహించారు. అనంతరం వారు మాటాడుతూ..వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోదూరి రాజు మాదిగ,మండల ఉపాధ్యక్షులు కట్ల అశోక్ మాదిగ సంగెం మండల అధికార ప్రతినిధి మామిడాల రవీందర్ మాదిగ మాజీ అధ్యక్షులు చిరబాబు మాదిగ దామెరప్పల వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి గ్రామ అధ్యక్షులు అభిలాష్ మాదిగ నార్లవాయి గ్రామ అధ్యక్షులు దామెర మనోహర్ మాదిగ పెన్షన్దారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్20: గణపురం మండలం బస్వారాజుపల్లి లో శ్రీనేతాజీ హై స్కూల్ నందు ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఉడుతా సాంబయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా భాద్రపద మాసంలో బతుకమ్మ ఉత్సవాలు దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవైతిగా వస్తుంది. తెలంగాణ పూల పండుగ మన బతుకమ్మ పండుగ రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ ఇది ఒక ప్రత్యేకమైన పండుగగా జరుపుకోవడం తొమ్మిది రోజులపాటు రకరకాల పువ్వులతో బతుకమ్మను అలంకరించి ఆడపడుచులంతా ఒకచోటన చేరి ఆడుకోవడం ఎంతో ముచ్చటగా కన్నుల పండుగగా కొనసాగుతూ వస్తోంది. అందుకే ప్రతి సంవత్సరం మన పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు తెలంగాణ పూల పండుగ బతుకమ్మ పండుగను గురించి వివరించేందుకు ముందస్తు బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేయడం జరిగిందని సాంబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్లో వైభవోపేతంగా ముందస్తు బతుకమ్మ పండుగ సంబురాలు




గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వ పండుగ బతుకమ్మను ఉద్దేశించి సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 3 వ తేదీ వరకు 13 రోజుల పాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ నందు విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి కోలాటాలతో, చప్పట్లతో, ఉయ్యాల పాటలతో ఉపాధ్యాయినిలు విద్యార్థులతో మమేకమై బతుకమ్మ చరిత్రను, ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ ఉత్సాహం కేరింతలతో, కోలాహలం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ఈ యావత్ ప్రపంచంలో ప్రకృతిని, పూలను ఆరాధించే ఏకైక పండుగను తెలంగాణ ప్రజలు మాత్రమే కలిగి ఉన్నారని ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ మరియు ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు ,భక్తి, భయం కలగలిసిన పండుగ అని ఎన్నో శతాబ్దాలుగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఆశ్వీయుజ మాసంలో పూలు వికసించి జలవనరులు సమృద్ధిగా పొంగి భూమితో, జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# టేకుమట్ల లో అక్రమంగా అరెస్టు చేసిన బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి

**గణపురం మండల కేంద్రంలో ధర్నా చేసిన గణపురం మండల బిఆర్ఎస్ నాయకులు**




**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్20:**
టేకుమట్ల లో అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కు పిలుపునిస్తే అప్రజాస్వామ్యంగా,అక్రమంగా బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గణపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహరావు మాట్లాడుతూ టేకుమట్ల లో మా పార్టీ నాయకులను, కార్యకర్తను అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే,వారి ప్రభుత్వం చేసే అక్రమ ఇసుక రవాణాలను చూడలేక అధికార పార్టీ నాయకులే రోడ్డెక్కి ధర్నా చేయడం నిజంగా సిగ్గు చేటు,దీని ద్వారా తెలుస్తుంది ఇక్కడ ఎమ్మెల్యే ఎంత అవినీతిపరుడో, ఈ ప్రభుత్వం ఎంత అవినీతి ప్రభుత్వం అని ఈ ప్రభుత్వం పాలన చేతకాక రైతులను విద్యార్థులను పేద బడుగు బలహీన వర్గాలను ఎంతగా బాధిస్తుందో ఈనాటి పరిస్థితులను చూస్తే తెలుస్తుంది. టేకుమట్ల లో అధికార పార్టీ ధర్నా ఒక డ్రామాన లేక అక్రమ ఇసుక రవాణాలో స్థానిక ఎమ్మెల్యే కు వాటాలో తేడాలు రావడం వలన ఎమ్మెల్యేనే వాళ్ళ నాయకులతో ధర్నా చేయించడా అని ఈ సందర్భంగా అడుగుతున్న అదే అక్రమఇసుక రవాణా అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు పిలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే పోలీస్ ల సహాయం తో మా బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వాళ్ళు ఇంటి వద్దకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఒక ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యం బద్దంగా జరిగే కార్యక్రమాలను పోలీసుల సహాయంతో ఈ ప్రభుత్వం అణిచివేయాలని చూస్తుంది ఎంత అణిచివేయాలన్నా ఎంత అణగదొక్కాలని చూసినా ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు నిలబడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, డాక్టర్ గంజి జెన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, దాసరి రవీందర్ పటేల్ పిన్నింటి శ్రీనివాసరావు,నాయకులు అంకం రాజు,మల్లేష్,రాంనర్సింహారావు,వైనాలా వెంకటేష్,మామిళ్ళ సాంబయ్య,మార్త శ్రీనివాస్, గండు శ్రీధర్,తోట్ల రాజగోళ్ళ, బోట్ల స్వామి,మధు,సింహాచలం,యాత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, పాశికంటి రామకృష్ణ,వీసం భరత్ రెడ్డి, ఇమ్రాన్, మార్క సాయి గౌడ్, మామిడి రమేష్, వాజిత్, చక్రి, పూజారి సాయి గౌతమ్, మీనుగు అశోక్, జంజర్ల రాకేష్, మామిడి సాయి,అరెల్లి అభి,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై సమావేశం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 20):**
మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇసుక అక్రమ రవాణాపై పంచాయతి కార్యదర్శులు,రెవిన్యూ సిబ్బందితో తహసీల్దార్ సునీత, ఎంపిడిఓ సురేందర్, ఎస్సై అశోక్ శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. చేసి ప్రతి గ్రామపంచాయతీ నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి కావలసిన ఇసుక కొరకు మూడు కూపన్లు మంజూరు చేస్తూ కూపన్ ద్వారానే ఇసుక రీచ్ నుండి ఇసుకను సరఫరా చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఇసుక తప్పనిసరిగా రిజిస్టర్ ట్రాక్టర్ల ద్వారానే ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు వరకు మాత్రమే సరఫరా చేయుటకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా టాస్క్ ఫోర్స్ ని నియమించి రిజిస్టర్ ట్రాక్టర్ల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను సరఫరా చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయత్ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది పాలొగొన్నారు.

# మహర్షి డిగ్రీ కళాశాలలో 7 రోజుల ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

**- బతుకమ్మ ఆడిన మహర్షి విద్యార్థులు**

**- హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాలో శనివారం ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి సమధ్యక్షుడిగా వ్యవహరించగా ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని చదవాలని సూచించారు. పుస్తకాలు చదవడంఎంతైతే అవసరమో సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ములుగులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం పట్ల అవగాహనతో పాటు విద్యార్థులు సాంప్రదాయాల గూర్చి అర్థం చేసుకోవాలని అన్నారు. గతంలో మహర్షి డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రోగ్రాం లలో పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్న కార్యక్రమాల్లో మంత్రితో తాను హాజరైనట్లు గుర్తుచేసుకున్నారు. తర్వాత కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఇటువంటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంల ద్వారా విద్యార్థులలో కొత్త ఆలోచనలు అందిపుచ్చు కుని ముందుకు సాగుతారని అలాగే కళాశాలలో బతుకమ్మ సంబరాలు జరిగాయని,విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ పూలను సేకరించి వాటితో బతుకమ్మను పేర్చి ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు పాశ్చాత్య సంస్కృతి పట్ల ఆకర్షితులు కాకుండా సాంప్రదాయ వస్త్రాలు ధరించి వాటిలోని ఆనందాన్ని ఆస్వాదించారు అని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.సుధాకర్ ఏడు రోజులు జరిగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభి,వంశీ, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. సంజయ్ కుమార్,డైరెక్టర్ ఎస్.వెంకట్ రెడ్డి,ప్రోగ్రాం ఆఫీసర్ టి.సుధాకర్, అధ్యాపకులు ఆర్.శాంత కుమార్.ఎస్.కుమార్.కె. నరేష్.రమ్య,అభిలాష్, వంశీ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాణి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు





**ప్రజాజ్యోతి ఉమ్మడి రేగొండ మండలం సెప్టెంబర్ 20:**తెలంగాణ ఆత్మస్ఫూర్తిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ముందస్తుగా ఘనంగా వేడుకలు లనిర్వహిఒచబడ్డాయి. ఈ వేడుక పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రజిన్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణం లో పూలతో, పాటలతో, కోలాటలతో సందడి చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కోలాటం ఆడుతూ జానపద గీతాలు పాడుతూ బతుకమ్మ చుట్టూ ఆనందంగా ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, రవీందర్, రమేష్, తిరుపతి, దేవేందర్, చంద్ర మొగిలి, ఓంకార్, సుమన్, ఐలయ్య, స్వప్న, కరుణశ్రీ, అశ్విని, అసిఫీయా, ఫైమా, ఉజ్వల, రాధిక, శిరోమణి, అభేద మరియు విద్యార్థులు పాల్గొని వేడుకను మరింత వైభవంగా మార్చారు. ఈ వేడుక విద్యార్థుల్లో తెలంగాణ సంప్రదాయాల పట్ల గౌరవాన్ని, ఆచారాల పట్ల ఆసక్తిని పెంచింది.

# పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**పాలకుర్తి సెప్టెంబర్20/ ప్రజా జ్యోతి /**
మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాకేష్ కుమార్ సౌజన్యంతో 100 ప్లేట్లు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అధిపతి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, విద్యాధికారి పోతుగంటి నరసయ్య, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను సన్మానించిన గ్రంధాలయ చేర్మెన్.



**కాళేశ్వరం, సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి:**కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ను దర్శనం అనంతరం జిల్లా గ్రంధాలయ చేర్మెన్ కోట రాజబాబు మర్యాద పూర్వకంగా కలిసి కండువాతో సన్మానించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య, ఐత తిరుపతి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం



**టేకుమట్ల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి న్యూస్:**
భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం టేకుమట్ల తాసిల్దార్ కార్యాలయం లోమండలడెవలప్మెంట్అధికారి,మండల పంచాయతీ అధికారి మరియు స్థానిక ఎస్ఐ మరియు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంయుక్త సమావేశం తహసిల్దార్ విజయలక్ష్మి ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుకను తీసుకెళ్లడానికి వాహనమునకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రములు ఇన్సూరెన్స్ పత్రములు డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్సు ఇతర పత్రములను పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇసుక కూపన్ను స్థానిక పంచాయతీ కార్యదర్శి అందజేస్తారు. మండలంలోని ఇందిరమ్మ లబ్ధిదారులు దగ్గరలోని వాగు నుండి పంచాయతీ కార్యదర్శి కూపన్ తో ఇసుకను తీసుకెళ్లవచ్చు. నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల వారికి టేకుమట్ల మండలంలోని టేకుమట్ల మరియు బుర్నపల్లి గ్రామాల వాగుల నుండి మాత్రమే సరియైన కూపన్ అక్కడ ఉన్న అధికారులకు చూపించి ఇసుకను తీసుకెళ్లడానికి ఆదేశాలు జారీ చేసినారు.

## అభ్యాస స్కూల్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరంలోని రంగశాయిపేట గణేష్ నగర్ లోని అభ్యాస స్కూల్ లో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బేగ్ చేతుల మీదుగా బతుకమ్మ వేడుకలను ప్రారంభించి ప్రిన్సిపాల్ మండల శిరీష అధ్యక్షతన చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ఆడపడుచుల ఆనందాల పండుగ బతుకమ్మ అని అన్నారు. పువ్వులను దేవతలుగా కొలిచే ఏకైక పండుగ ఇదని, ప్రకృతిలో దొరికే తీరొక్క పూలతో అందంగా బతుకమ్మను పేర్చి అందులో పసుపుతో గౌరీ దేవిని తయారుచేసి సల్లంగ చూడమని వేడుకుంటారు. ఈ పండుగ ప్రకృతితో మమేకమై ఉండి ప్రకృతికి ఎలాంటి హాని తలపెట్టని గొప్పదని తెలిపారు. ప్రిన్సిపాల్ మండల శిరీష మాట్లాడుతూ ఆడబిడ్డల పండుగ తెలంగాణ పండుగ సందర్భంగా మన స్కూల్ లో ఇంత గొప్ప పండుగను నిర్వహించడం ఆనందంగా ఉందని అంటూ పండుగ వేడుకలను ఉద్దేశించి నవరాత్రులు రోజొక్క తీరుగా పూజింపబడే తల్లి బతుకమ్మ అని కలకాలం అందరూ ఆనందంగా బతుకమని బతికించే తల్లి బతుకమ్మ అని అన్నారు. రేహమత్ మేడం మాట్లాడుతూ ఆడబిడ్డల పండుగ చిన్నారుల ముఖం లో సంతోషాలు తీరొక్క పులాలాగ సంతోషంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎంతో ఆకర్షణీయంగా బతుకమ్మలు పేర్చి డీజె సౌండ్ మధ్య తెలంగాణ బతుకమ్మ పాటలతో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినిలు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. వీరితో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొని వారి నృత్యాలతో పిల్లల్లో ఉత్సాహాన్ని కలిగించారు. అనంతరం సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులకు, ఉత్తమ బతుకమ్మ పేర్చిన చిన్నారులకు కరెస్పాండెంట్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ కోల రాము, రజిని, ప్రియాంక, భారతి, సృజన, స్వాతి, ప్రచ్యుత, సుమయా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ పేరును బదనాం చేస్తే సహించేది లేదు

**- టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్**




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం శనివారం నగరంలోని దేశాయిపేటలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలడుగుల సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా మూడవ మహాసభలు 5 జూలై 2025 న పోచం మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర, జాతీయ కమిటీ నాయకుల సమక్షంలో నూతన జిల్లా కమిటీనీ ఎన్నుకున్నారు. కానీ ఇటీవల ఒకే దినపత్రికకు చెందిన కొంతమంది విలేకరులుగా గత వారం రోజులుగా టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక అంటూ జిల్లా అధికారులను ప్రజాప్రతినిధులను విలేకరులను తప్పుదారి పట్టిస్తున్నట్లు సమాచారం. అలాంటి వారిని నమ్మకూడదని సహకరించవద్దని విజ్ఞప్తి. ఒకవేళ వారు జిల్లా కమిటీ వేసుకున్న ఆ కమిటీకి ఎటువంటి గుర్తింపు ఉండదని ఆ కమిటీ చెల్లదని రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాము. ఆ కమిటీ చెల్లదని కమిటీ పై చర్యలు కూడా తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించిన విషయాన్ని గమనించగలరు. ఈ సమావేశంలో టి డబ్ల్యూ జేఎఫ్ కార్యదర్శి బొట్ల స్వామి దాస్, ఉపాధ్యక్షులు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి బావండ్లపెల్లి కిరణ్ కుమార్, రాంపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత ఖర్చుతో విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులు అందజేసిన హెచ్ఎం యు అశోక్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**
నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్ తన స్వంత డబ్బులతో విద్యార్థులకు టై, బెల్ట్ మరియు గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటిఎం) సమావేశంలో విద్యార్థులకు టై, బెల్టు మరియు గుర్తింపు కార్డులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యు. అశోక్ మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత రవాణా సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఇట్టి పాఠశాలలో గల పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పోరేట్ స్కూల్ మాదిరిగా టై, బెల్టు మరియు ఐడి కార్డులు ఉండాలనే ఉద్దేశంతో నా సొంత డబ్బులతో సుమారు 20వేలు ఖర్చుచేసి విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. అందుచే విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని కోరారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ రంగశాయిపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తున్నారని, మంచి క్రమశిక్షణ ఉంటుందని పిల్లలందరూ బాగా చదువుతున్నారని ఇప్పుడు ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బుతో టై, బెల్టు మరియు ఐడి కార్డులు ఇవ్వడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్, ఉపాధ్యాయులు వీరాచారి, ప్రవీణ్ కుమార్, మాధవి, సునీల్ కుమార్, ఉషారాణి, జ్యోతి తల్లిదండ్రులు యాకాంత్, రజిత, కళ్యాణి, వాణి, శివ, జయ, కవిత, రాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యాన వనశాఖచే తేనెటీగల పెంపకం చేపట్టే రైతులకు సబ్సిడీ

**జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్**



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 20:**
భూపాలపల్లి జిల్లాలోని సబ్ డివిజన్ పరిధి మండలలా రైతులకు తేనెటీగల పెంపకం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీలు అందజేయడం జరుగుతుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ పేర్కొన్నారు.శనివారం సునీల్ కుమార్ తేనెటీగల పెంపకం చేపట్టిన రైతు పంటను సందర్శించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా సబ్ డివిజన్ మండలాలో తేనెటీగల పెంపకం చేపట్టే రైతులకు (అర్టికల్చర్) ఉద్యాన శాఖ సబ్సిడీ లు అందించడం జరుగుతుందని జిల్లా ఉద్యాన వనశాఖాధికారి ఎడ్ల సునీల్ కుమార్ తెలిపారు.తేనెటీగల పెంపకం చేపట్టే రైతులు రైతులకు పలు సూచనలు చేశారు.ఉద్యాన శాఖ ద్వారా తేనెటీగల పెంపకం చేసే రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం కింద (ఎం ఐ డి హెచ్) భూపాలపల్లి జిల్లాలో సబ్సిడీలు ఇవ్వడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్ కోరారు.తేనెటీగలు పెంపు చేపట్టే రైతుల అవగాహన కల్పించేందుకు రైతులకు అందించే సబ్సిడీలు,తేనెటీగ పెట్టెలు,కొత్తగా ప్రారంభించే రైతులకు తేనెటీగ పెట్టెలు,ఉపకరణాలపై సబ్సిడీ 40 నుండి 60 శాతం వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు.పరికరాలుకోసం,హనీ ఎక్స్ట్రాక్టర్,ప్రొటెక్షన్ డ్రస్, స్మోకర్,హైవ్ టూల్స్ మొదలైన వాటిపై సబ్సిడీ అందించడంతోపాటు,రైతులకు శిక్షణ డెవలప్మెంట్,ప్రాసెసింగ్ యూనిట్లు హనీ ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి కూడా సబ్సిడీ ఉంటుందని సునీల్ కుమార్ పేర్కొన్నారు.రైతులకు కావలసిన అర్హతలు.. తేనెటీగల పెంపకం చేయాలనుకునే రైతు/రైతు సమూహాలు/ఎస్ హెచ్ జీ ఓ/ఎఫ్ పి ఓ ఎస్ పట్టా భూమి కలిగి ఉండాలి లేదా ఇతర పంటలతో కలిపి తేనెటీగలు పెట్టుకోవాలి.దరఖాస్తు విధానం చేసే విధానం కోసంఆధార్,భూ పత్రాలు,బ్యాంక్ ఖాతా వివరాలు,పాస్బుక్ కాపీ సమర్పించాలని,తేనెటీగల పెంపకం చేపట్టిన రైతులు కానీ,భవిష్యత్తులో చేపట్టబోయే రైతులవి కలెక్టరేట్ లోని జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయంలో,దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, అలాగే వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,మరిన్ని వివరాలకు కోసంభూపాలపల్లి డివిజన్ (రేగొండ, చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, భూపాలపల్లి ఘనపూర్ మరియు గోరుకొత్తపల్లి) రైతులు 8977714064 కి,మహాదేవపూర్ డివిజన్ (మహదేవ్పూర్, మహ ముత్తారం, పలిమేల, కాటారం మరియు మల్హార్ రావు) రైతులు 8977714065 కి లేదా జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయం లో సంప్రదించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్ (8977714063) పేర్కొన్నారు.

# అధికార పార్టీ నాయకులే అక్రమ ఇసుక రవాణా దొంగలు

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 20):** అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులే ఇసుక రవాణా అసలు దొంగలని మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ అన్నారు.టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,టేకుమట్ల మండలం బీఆర్ఎస్ నాయకుల అరెస్టును నిరసిస్తూ, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బి అర్ ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా అదుపు చేయవలసిన నాయకులే అడ్డగోలుగా అర్ధరాత్రి అడ్డు అదుపు లేకుండా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారన్నారు. ఏమి ఎరగనట్టు కాంగ్రెస్ నాయకులే రోడ్డెక్కి ధర్నాలు చేయడం ఏంటని మండిపడ్డారు. సొంత పార్టీ దొంగలే ఇసుకను తరలించుకుపోతుంటే ప్రతిపక్షం పైన కాంగ్రెస్ నాయకులు నోరు జారడం సరికాదన్నారు. గ్రూపు రాజకీయాలతో గుడులు, బడులు పేరుల మీదుగా రాత్రింబవళు అక్రమ ఇసుక రవాణాను తరలిస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని దుయ్యబట్టారు. అభివృద్ధి పైన ధ్యాస లేక ప్రతిపక్ష పాత్రులైన గండ్ర దంపతుల పైన బురద జల్లే రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి



అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాలని, దీనికి ఎమ్మెల్యే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ సర్పంచులు, నైనా కంటి ప్రభాకర్ రెడ్డి, దానవేణ రాములు, గూడెపు శ్రీనివాస్, గాలి చంద్రమౌళి, బద్దం జయపాల్ రెడ్డి, నాయకులు బెల్లంకొండ శ్యాం సుందర్ రెడ్డి, గడ్డం రాజు గౌడ్, ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, దేవునూరి కుమార్, బోయిని స్వామి, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రాజు పటేల్, గ్రామ అధ్యక్షులు గుడిమిళ్ళ రమేష్, చేరిక సురేష్, గంట రామ్ రెడ్డి, మండల యూత్ నాయకులు జాన్నె రాజు, జన్నె కమలాకర్, రెళ్ళ రమేష్, అప్పం ఐలయ్య, మరియు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాస్టర్ మైండ్ స్కూల్‌లో ఘనంగా చిత్రలేఖనం పోటీలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 20:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా,బీజేపీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూల్ లో ఘనంగా చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించబడినవి. ఈ పోటీలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిత్రలేఖనంలో చిన్నారులు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి సామాజికఅంశాలనుతమకల్పనాశక్తితోఆవిష్కరించారు. వ్యాసరచనలో విద్యార్థులు ప్రధాని మోదీ నాయకత్వం, సేవా తత్వం, దేశ అభివృద్ధి పట్ల ఆయన కృషి వంటి అంశాలపై లోతైన ఆలోచనలతో రచనలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ "ప్రధాని మోదీ పుట్టినరోజును కేవలం శుభాకాంక్షలతోనే కాకుండా, సేవా పక్షం ద్వారా విద్యా మరియు సేవా కార్యక్రమాలతో అర్థవంతంగా జరుపుకుంటున్నాం. పిల్లల ప్రతిభను వెలికితీయడం, కొత్త ఆలోచనలకు వేదిక కల్పించడం మా లక్ష్యం. రాబోయే తరాలకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. భవిష్యత్తులో కూడా బీజేపీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థులను ప్రోత్సహించారు. చిన్నారుల ప్రతిభకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి గుజ్జల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, తాటికొండ రవికిరణ్,జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు, భూక్య భాగ్య , జిల్లా మీడియా కన్వీనర్ మునెందర్, నాయకులు కోర సుధాకర్, మేకల సుమన్,ఎర్ర రాకేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షైన్ హైస్కూల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు

**ఆట పాటలతో అలరించిన విద్యార్థినిలు**




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 20:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని షైన్ హైస్కూల్లో శనివారం రోజున ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ప్రకృతిలో లభించే వివిధ రకాల రంగులతో కూడిన పుష్పాలను సేకరించి, అందమైన బతుకమ్మలను పేర్చి ,దైవభక్తి ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగ, చిన్న పెద్ద పేద ధనిక తేడా లేకుండా మహిళలుఅందరూ జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి ఇంచార్జ్ రాజేష్ కుమార్ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

కాళేశ్వరం, సెప్టెంబర్ 20.ప్రజాజ్యోతిఃజయశంకర్ భూపాలపల్లి జిల్లా



మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రఘు నాయక్, శ్రావణ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అలంకరంతోతీసుకవాచ్చిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతిలుఅందజేశారుఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జాడి సురేందర్, కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్,కళాకారుడు బల్లి సురేందర్, మహిళలు పాల్గోన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**కాళేశ్వరం. సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతిఃజయశంకర్ భూపాలపల్లి** జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ -పద్మ దంపతులు దర్శించుకున్నారు. శనివారం ఆలయం కు వారు చేరుకోగానే ఆలయ అర్చకులు అధికారులు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు స్వామి వారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చక కులు ఫణింద్ర శర్మ తో పాటు అర్చకులు ఆశీర్వదించి స్వామి వారి శేష వస్త్రాల తో ఎమ్మెల్యే దంపతులను సన్మానించి తీర్థ ప్రసాదలను అందజేశారు.ఆయన వెంట మహాదేవపూర్ మాజీ జడ్పీటీసీ గుడాల అరుణా శ్రీనివాస్, ఆలయ సిబ్బంది వున్నారు.

# అధికార పార్టీ నాయకులే అక్రమ ఇసుక రవాణా దొంగలు

**టేకుమట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా**



**టేకుమట్ల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,ఆయన సతీమణి గండ్ర జ్యోతి లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్.వారు మాట్లాడుతూ టేకుమట్ల మండలం బీఆర్ఎస్ నాయకుల అరెస్టును నిరసిస్తూ,ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. అక్రమ ఇసుక రవాణా అదుపు చేయవలసిన నాయకులే అర్ధరాత్రిలుగా,అడ్డు అదుపు లేకుండా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. మళ్లీ ఏం ఎరగనట్టు కాంగ్రెస్ నాయకులే రోడ్డెక్కి ధర్నాలు చేయడానికి సిగ్గుండాలి. దయ్యాలు వేదాలు వల్లినట్లు సొంత పార్టీ దొంగలే ఇసుకను తరలించుకుపోతుంటే ప్రతిపక్షం పైన కాంగ్రెస్ నాయకులు నోరు జారడం సరికాదు. గ్రూపు రాజకీయాలతో గుడులు,బడులు పేరుల మీదుగా రాత్రింబవళ్లు అక్రమ ఇసుక రవాణాను తరలిస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అభివృద్ధి పైన ధ్యాస లేక ప్రతిపక్ష నాయకులైన గండ్ర దంపతుల పైన బురద జల్లే రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాలని,దీనికి భూపాలపల్లి ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి వస్తుందని డిమాండ్ చేశారు.లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం

**హెచ్ఎం కీర్తి రమేష్**



ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట :
మండల కేంద్రంలోని స్థానిక హన్మంతాపూర్ పాఠశాలలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీర్తి రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను విద్యార్థులను ఉద్దేశించి దసరా సెలవులలో పిల్లలు పదవ తరగతి ప్రిపేరేషన్ మరియు సిలబస్ రివిజన్ గురించి వివరించారు ముఖ్యంగా సెలవులలో చుట్టుపక్కల చెరువులు గుంటలు ఈత కొట్టడం ప్రమాదకరమని వివరించారు. ఈ టీనేజ్లో అనేక చెడు అలవాట్లకు గురికాకుండా సన్మార్గంలో నడవాలని సమాజంలో క్రమశిక్షణతో మెలిగినప్పుడే మనం అనుకున్నది సాధిస్తామని అన్నారు. మరియు విద్యార్థులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల ఆగయ్య శివరాం శ్రీనివాస్ అనిత స్వప్న సంగీత మాధురి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలు

- **నవరాత్రులకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
- **ప్రత్యేక క్యూలైన్లు, నిత్యాన్నదానం, భారీ బందోబస్తు ఏర్పాటు**
- **భద్రకాళి ఆలయ ఈవో రామల సునీత, ప్రధాన అర్చకులు బి శేషు అయ్యగారు**

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన, ఓరుగల్లు ఇలవేల్పు అయిన



భద్రకాళి దేవాలయంలో నేటి నుంచి(సెప్టెంబర్ 22) పదముూడు రోజుల పాటు శ్రీ భద్రకాళీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు అయ్యగారు, కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు. శనివారం భద్రకాళి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పదముూడు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమ వివరాలను వెల్లడించారు. నవరాత్రులు అమ్మవారు ప్రతిరోజూ ఉదయం ఒక రూపంలో, సాయంత్రం మరొక రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. 22వ తేదీ సోమవారం శైలపుత్రీ క్రమము, బాలత్రిపుర సుందరిగా, 23న అన్నపూర్ణాదేవిగా, 24న గాయత్రి అలంకారంలో, 25న శ్రీ మహాలక్ష్మీ అలంకారం, 26న శ్రీరాజరాజేశ్వరీ లలితా మహా త్రిపుర సుందరిగా, 27న భువనేశ్వరీ అలంకారం, 28న భవానీ అలంకారం, 29న సరస్వతీ అలంకారం, 30న చద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ భద్రకాళీ మహాదుర్గాలంకారం, అదే విధంగా అక్టోబర్ 1వ తేదీ బుధవారం మహిషమర్దినీ అలంకారంలో భక్తులకు దర్శనమీయనున్నారు. 2వ తేదీ విజయ దశమి సందర్భంగా కలశోద్వాసన, శ్రీ భద్రకాళి అమ్మవారి జలక్రీడోత్సవాన్ని నిర్వహించనున్నారు. బతుకమ్మ పండుగ అంకురార్పన సందర్భంగా సెప్టెంబర్ 21న హరిద్రాదర్శనము, శరన్నవరాత్రయాగ పూర్వాంగవిధి, అక్టోబర్ 3న శుక్రవారం ఏకాదశి తిథిన శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణం, పుష్పయాగం, నీరాజన మంత్ర పుష్పములు, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవంగా నిర్వహించుటకు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు, ఎక్స్ అఫీషియో సభ్యులు పార్నంది నరసింహమూర్తి, వ్యవస్థాపక ధర్మకర్త, ఛైర్మన్ డాక్టర్ బి.శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, ఎస్. శ్రీధర్ రావు, మూగా శ్రీనావాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ : హెచ్ఎం మెరుగు రామరాజు

ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట
జనగామ జిల్లా నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామంలోని బొమ్మ కూరు పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో హాజరైన విద్యార్థుల తల్లులు తమతమ బతుకమ్మలతో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎమ్. రామరాజు మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన సంస్కృతిని, ఆడపిల్లల గౌరవాన్ని ప్రతిబింబించే సాంప్రదాయం. విద్యార్థులు ఈ వేడుకల ద్వారా ఆనందం పొందడంతో పాటు





సమాజంలో ఉన్న విలువలను కూడా అలవరచుకోవాలి" అని అన్నారు.రాబోయే సదరు బతుకమ్మ వేడుకల్లో ప్రతిరోజూ బతుకమ్మ యొక్క విశేషతను విద్యార్థులకు వివరించి వారిలో సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలిపాఠశాల తరఫున బతుకమ్మలతో వచ్చిన విద్యార్థుల తల్లులకు ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ కార్యదర్శి సుజాత, గ్రామ పెద్దలు తిరుపతయ్య, కుమార్, అంగన్వాడి ఉపాధ్యాయులు నాగమణి, ఉమా, హిమబిందు, రాజ్ కిరణ్ కృష్ణవేణి, ఆరోగ్య మేరీ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

## వరంగల్ తూర్పు మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల వరంగల్ తూర్పులో శనివారం బొడ్డెమ్మ మరియు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వి రాధిక మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మన ప్రాంత పండుగల ప్రత్యేకతను, సంస్కృతిని తెలుసుకుంటారనీ బొడ్డెమ్మ పండుగ బాలికలకు సంబంధించినదనీ ఈ పండుగ గురించి అందరికి తెలియడం లేదనీ బొడ్డెమ్మ పండుగ ప్రాశస్త్యం తెలియజేయడం జరిగింది. అధ్యాపకులతో కలిసి పుట్టబంగారాన్ని తెచ్చుకొని బొడ్డెమ్మను తయారు చేసుకొని పసుపు కుంకుమలతో, పూలతో పూజించి ,పాటలు పాడుకున్నారు. తదనంతరం బతుకమ్మ పండుగ చిన్నా పెద్దలందరికి సంబంధించినది కాబట్టి, విద్యార్థినులు ఎంతో



సంతోషంగా , అధ్యాపకులతో రంగురంగుల పూలను తెప్పించుకొని బతుకమ్మను పేర్చి గౌరమ్మను చేసి ఆటపాటలతో సంతోషంగా గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకురాళ్ళు గాజులు ధరించడం అనే వేడుక చేసుకున్నారు. ఈ విధంగా కళాశాలలో అధ్యాపకురాళ్ళు, విద్యార్థులంతా కళకళలాడుతూ సంతోషంగా గడిపి పండుగ వాతావరణాన్ని ముందే తలపింపజేసారన్నారు.

# నేటి నుంచే బతుకమ్మ సంబురాలు

- **ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క**
- **రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ.**

వరంగల్, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):
ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద నేటి(ఆదివారం) నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం



అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి... రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించడన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## అసోసియేట్ ప్రొఫెసర్ గంట శ్యామ్ పాఠశాల విద్యార్థులకు భోజనాలు



పాలకుర్తి సెప్టెంబరు 20/ ప్రజా జ్యోతి /
మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గంట శ్యామ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా శనివారం మండలంలోని వావిలాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చికెన్ తో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసయ్య, స్కూల్ చైర్పర్సన్ కొనకటి రాణి యాకుబ్ రెడ్డి, బుస రాజు అంజయ్య, ప్రధానోపాధ్యాయులు తండ మల్లయ్య, ఉపాధ్యాయులు వరప్రసాద్, పోసాని యాదగిరి నాయక్, బాలాజీ, కొండయ్య, జశ్వంత రాణి సుగుణ దేవి కవిత సిఆర్పి సాంబయ్య కిషన్ సురేష్ అరుణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం

**విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**ఎంపీడీవో జి. కిషన్**




**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయపర్తి మండల అభివృద్ధి అధికారి కిషన్ పాల్గొని మాట్లాడుతూస్ఫూర్తి కార్యక్రమము అనేది ఇన్స్పిరేషన్ ప్రోగ్రామ్ అని విద్యార్థి దశలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండాకష్టపడి ఇష్టంతో చదివితే భవిష్యత్తులో ఉన్నత ఉద్యో సంపాదించవచ్చునని, ఇప్పుడు సుఖాలకు అలవాటు పడి సమయాన్ని వృదా చేస్తే భవిష్యత్తు జీవితంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి నూటికి నూరు శాతం గుర్తింపు సాధించాలని, ఉన్నత జిపిఏ సాధించాలని కోరారు. ఈ మధ్యకాలంలో యు పి ఎస్ సి పరీక్షల్లో నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు ఎలాంటి కోచింగ్ లేకుండా, మొబైల్స్ వాడకుండా పుస్తక పటణంతో ఐఏఎస్ లో 11వ ర్యాంక్ సాధించిన అమ్మాయిని ఆదర్శంగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని జీవితంలో రాణించాలని కోరారు. ఈ స్ఫూర్తి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుంది

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురంప్రజాజ్యోతి సెప్టెంబర్ 20 :** ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందని, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గణపురం, రేగొండ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 167 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ. 55,18,500/- విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గణపురం, రైతు వేదికలల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఆయా చోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద, నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# విద్యార్థులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి సాంబశివరావు**



**వరంగల్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు శనివారం నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (బాలికల) నందు నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని అన్నారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని, సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి కానీ, మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట డాక్టర్ అరుణ్ చంద్ర, ఎంఎల్ హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్ మరియు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, సిసి నాగరాజ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవననైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ప్రధానోపాధ్యాయులు విటోభ**



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు ఉన్నత పాఠశాలలో శనివారంజ్యోతి స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి జీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపెడుతూ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠోబా రిటైర్డ్ ఎంఈఓ నోముల రంగయ్య, విద్యా కమిటీ చైర్ పర్సన్ మాద సరిత , ఉపాధ్యాయులు బాబురావు, రమాదేవి, అరవింద్ కుమార్, పూర్ణచందర్, కందగట్లరమేష్, సర్వేశ్వర్, పూసూరి రమేష్ రమేష్. అనురాధ,రాజేశ్వరి , రజిత, నరేష్, కుమార్ మొదలగువారు హాజరయ్యారు. అనంతరం పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తరగతి వారీగా ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బ్యాడ్జిలను అందించారు.

# సెయింట్ మేరీస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**జనగామ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 ( ప్రజాజ్యోతి) :** స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలో శనివారం మందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి పాల్గొని పిల్లల్లో మంచి ఉత్సాహాన్ని నింపారు.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక తరగతి నుండి ఒక్కొక్క బతుకమ్మను తయారు చేసి, పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల బతుకమ్మలతో వికసించేలా చేయడం జరిగింది. విద్యార్థులంతా బతుకమ్మ పాటలకు నాట్యం చేశారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ తాహసిల్దార్ ను కలిసిన రేషన్ డీలర్లు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఇక్బాల్ ను శనివారం వరంగల్ మరియు ఖిలా వరంగల్ మండలంకు చెందిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బోకే ఇచ్చి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ ఖిల వరంగల్ మండల అధ్యక్షులు మంద భారతీ రామచందర్, ప్రధాన కార్యదర్శి శ్రీవాణి మహేందర్, వరంగల్ మండల అధ్యక్షులు బండి లక్ష్మణ్, మాజీ జిల్లా అధ్యక్షులు గజ్జె గోవర్ధన్ మరియు కుమార్ యాదవ్, మార్కెట్ చందర్, సాంబయ్య, పూర్ణచందర్, అంబదాస్, లక్కర్సు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హన్మకొండ 20 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).**
బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలి వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతను విజయవంతం నిర్వర్తించడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ ఇతర ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడం కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను చాకిరీ నుండి విముక్తి కలిగించడం జరిగిందని. అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యం పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్స్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు వినోద్ కుమార్, కుమారస్వామి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్స్ కల్పనా, భాస్కర్, రవికుమార్, షేర్ ఎన్జీఓ %డ% స్పోష్ ఎన్జీఓ కోఆర్డినేటర్లు శిరీష, మనోజ్ కుమార్, ముస్కాన్-ఎక్స్ ఐ పోలీస్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐఎస్ రాజన్ బాబు, రవికుమార్, సతీష్, చాంద్ పాషా, రమేష్, సిద్దయ్య లు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్. ఐ సుధాకర్, ఎస్సై భాగ్యలక్ష్మీ, హెడ్ కానిస్టేబుల్ సముద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రామారావు, హోమ్ గార్డ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల చేయూత పింఛన్లను వెంటనే మంజూరు చేయాలి, కార్యదర్శికి వినతి పత్రం

**శాయంపేట సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** వికలాంగుల చేయూత కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాయంపేట గ్రామపంచాయతీని పింఛన్ దారులు ముట్టడించారు. అనంతరం కార్యదర్శి కర్ణాకర్ కి వినతిపత్రం అందించారు.



ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మారేపల్లి చిరంజీవి మాట్లాడుతూ వికలాంగుల చేయూత పింఛన్ దారులు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి 4000 నుండి 6000 వరకు 2000 నుండి 4000 వరకు పింఛన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పింఛన్ దారులు మారపల్లి ఆలియా, ఎండి గౌస్ పాషా, వెన్నెల,కుమార్, ప్రకాష్, మల్లేశం, అశోక్, నహిముద్దీన్, రాజీర్, సాంబయ్య, రాజు, భాషని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాలి

- దేవుడి భూములపై న్యాయపోరాటం గట్టిగా చేయండి
- న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదు
- ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశంలో మంత్రి సురేఖ
- ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని ఆదేశం
- ఎండోమెంటు భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాలి
- రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి సురేఖ



వరంగల్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి): దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయాలని, అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు . శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ ఎండోమెంటు కేసుల విషయంలో న్యాయవాదులతో ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని ఎండోమెంటు శాఖ అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎండోమెంటు భూముల అన్యాక్రాంతానికి సంబంధించి కేసుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఎండోమెంటు ప్లీడర్ల పనితీరుపై మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములు కాపాడటంలో ఎందుకు జాప్యం జరుగుతుందని నిలదీశారు. తన ముందు వాదించినట్లు ఇక్కడ కోర్టులో వాదించలేకపోతున్నారని మంత్రి అడిగారు. ఈ దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయి రెండు సంవత్సరాలు అయిందని ఇప్పటికీ కేసులు ఏం గెలిచామో తెలియడం లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఇప్పటివరకు ఎన్ని కేసులు గెలిచామో వివరించాలని చెప్పారు. అసలు కేసుల విషయంలో అప్డేట్ కోసం అడిగితే%ొ% డిపార్టుమెంటులో ఎవరు చెప్పలేకపోవడం, న్యాయ విభాగం అప్డేట్ చేయకపోవడం ఏంటని మంత్రి ప్రశ్నించారు. మన దేవుడి భూములు మనం దక్కించుకోవాలన్నారు. దూరదృష్టితో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ఏ కేసుల మీద న్యాయ పోరాటం చేశారో వాటిని పరిష్కరించడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయో మంత్రి సురేఖ న్యాయ వాదులను అడిగారు. అయితే, మంత్రి ప్రశ్నకు సమాధానంగా 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్లు ప్రభుత్వ ప్లీడర్లు వివరించారు. కేసుల్లో పురోగతికి సంబంధించిన అంశాలు, జడ్జిమెంట్ కాపీ ఎండోమెంటు శాఖ సెక్రటరీకి అందజేయాలని సూచించారు. ఎండోమెంటు డిపార్టుమెంటుకు సంబంధించిన కేసుల్లో రిట్ పడిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఎలా ముందుకు వెళుతున్నది వివరించాలని చెప్పారు. ఎండోమెంటు భూములు కాపాడటంలో వారిదే కీలక పాత్ర గుర్తు చేశారు. ఎండోమెంటు ట్రిబ్యూనల్ అపాయింట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్టీలకు సంబంధించిన కేసుల్లో గట్టిగా వాదించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆర్కియాలజీ డిపార్టుమెంటు దగ్గర వివరాలు సేకరించాలని ఆ సమాచారంను సాక్ష్యంగా తీసుకొని వెళ్ళాలన్నారు. అందుకోసం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నియమించాలని చెప్పారు. దైవ చింతన కలిగిన వ్యక్తులు ఈ పనిలో నిమగ్నమైతే మంచిదని గుర్తు చేశారు. ఇంట్రిమ్ ఆర్డర్స్‌లో పురోగతి విషయంలోనూ మంత్రి, అధికారులు న్యాయ నిపుణులను అడిగారు. ఇట్రిమ్ ఆర్డర్స్ విషయంలో తమ డిపార్టుమెంటును అలర్ట్ చేయకపోతే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎండోమెంటు ఉన్నతాధికారులు లేవనెత్తడంతో... వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొవడానికి ఒక మెకానిజం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుకు ఏం చేస్తే బాగుంటుందో తరువాతి సమావేశంలో తెలపాలన్నారు. ఎండోమెంటు కేసుల్లోని కంటెంప్ట్ ఆఫ్ కోర్టు అంశాలు తీవ్రంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటి విషయంలో గౌరవ హైకోర్టులను పిలిచేదాకా ఎందుకు తీసుకెళ్ళాలని మంత్రి అడిగారు. ఈ విషయంలో న్యాయ విభాగ టీం, వారి కింద వ్యవస్థ సరైన టైంలో ఎండోమెంటు ఉన్నతాధికారులను అలర్ట్ చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. భూములకు సంబంధించిన అంశాలు, టెంపుల్ ఎంప్లాయీస్ సర్వీసు వ్యవహారాలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే మన డిపార్టుమెంటుకు అనుకూలంగా వస్తాయని తెలిపారు. అయితే, వచ్చిన ఆర్డర్స్ ను అమలు పరిచేందుకు కూడా ఒక వ్యవస్థ ఉండాలని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రికి చెప్పగా... అందుకు కావాల్సిన పనులు చేయాలన్నారు. సివిల్ సప్లయ్ డిపార్టమెంటులో ఉన్న మాదిరిగా ఉండాలన్నారు. కౌంటర్లు వేయడంలో కూడా ఏమాత్రం నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కింది స్థాయి ఈవోలు కూడా అందుకు సహకరించాలన్నారు. ఎవరైనా సహకరించకపోతే ఎండోమెంటు సెక్రటరీ దృష్టికి తీసుకురావాలన్నారు. దేవుడి భూముల జోలికిస్తే పీడీ యాక్టులు పెట్టేందుకు వెనకాడొద్దని అధికారులకు చెప్పారు. ఎండోమెంటు చట్టం మీద అధికారులకు ట్రైనింగు క్లాసులు నిర్వహించాలని మంత్రి చెప్పారు. జిల్లాకో లీగల్ ఆఫీసర్ను నియమించాలని అన్నారు. హైకోర్టుకు కూడా లైజన్ ఆఫీసర్ ను నియమించాలని ఈవోల నుంచి ఒకరు ఉండాలని న్యాయ విభాగ టీం సూచించగా మంత్రి అనుమతించారు. వెంటనే అందుకు సంబంధించిన ప్రపోజల్ తనకి పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, యాదగిరిగుట్ట ఈవో వెంకటరావు, కమిషనర్లు క్రిష్ణ ప్రసాద్, క్రిష్ణవేణి, ఎండోమెంటు శాఖ గవర్నమెంటు ప్లీడర్(జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# డిస్నీల్యాండ్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**దామెర, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ హై స్కూల్ లో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఉన్న 200 మంది అమ్మాయిలు మరియు 650 మంది అబ్బాయిలు పాల్గొన్నారు. అలాగే వీరితో పాటు పాఠశాల యాజమాన్యం మరియు కుటుంబ సభ్యులు శోభారాణి, విజయలక్ష్మి, కావ్య, మీన, రచన, హరితా భాను లు పాల్గొని తెలంగాణ ఆడబిడ్డల పండుగ మన సద్దుల బతుకమ్మ అని, వీటితో పాటు అన్ని పండుగలను సెలెబ్రేట్ చేసుకోవాలని, మన ఆచార, సంస్కృతులను ఎప్పటికీ మరువకూడదు అని తెలియ చేసారు. అలాగే యాజమాన్యం, ఉపాధ్యాయినిలు, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుకుంటూ నృత్యాలు చేసి కన్నుల పండుగలా జరుపుకున్నారు.



# చింతలపల్లిలో వికలాంగులు వృద్ధులు వితంతువుల నిరసన

**ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలకు నెలవారి జీతాలు వెంటనే నిలిపివేయాలి**

**చింతలపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు వంశీ మాదిగ**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంతో పాటు దామెర వల్భాపూర్ కోతుల నడుమ గోపాల్పూర్ కేశవాపూర్ తిమ్మాపూర్ బావుపేట తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అద్దురి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆదేశాల మేరకు శనివారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ కార్యాలయముల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ కార్యదర్శిలకు వినతిపత్రం సమర్పించారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలో పాల్గొన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపాధ్యక్షుడు శనిగరపు వంశీ మాదిగ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రతినెల ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు గడియారం మోగినట్లు జీతాలు పడుతున్నా పేదల కష్టాలు మాత్రం పట్టించుకోవడంలేదు అని తీవ్రస్థాయిలో విమర్శించారు. వికలాంగులు,వృద్ధులు, వితంతువులు తమ ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ హామీలను విశ్వసించి ఓటు వేశారు. కానీ ఇప్పటి వరకు ఆశలన్నీ నిరాశలుగానే మారాయి అని పేర్కొన్నారు వెంటనే వికలాంగులకు రూ.6000, వితంతువులు, గీతకార్మికులు, ఇతర పెన్షన్ దారులకు రూ.4000, పూర్తిగా కండరాల కోల్పోయిన వారికి రూ.15000 పెన్షన్లు అమలు చేయాలి. లేనిపక్షంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో వికలాంగులు, వృద్ధులు, వితంతువులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారు అని హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ రోజువారీ జీవనానికి పెన్షన్ చాలా అవసరం అని కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో,మాకు హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేయకపోవడం మాకు బతుకుదెరువు లేకుండా చేస్తుందని పెన్షన్ కోసం ఎదురుచూస్తూ రోజులు గడుపుతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పాల్గొన్న ఈ నిరసనలో పంచాయితీ కార్యాలయం వినతిపత్రం అందుకున్న గ్రామ కార్యదర్శి దీనిని పైస్థాయి అధికారులకు చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతులు వికలాంగులు తదితర పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధి పెంపొందించుకోవాలి

**- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రోగ్రాం - దామెర తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి**




**దామెర, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధి పెంపొందించుకోవాలని దామెర తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి తెలిపారు. శనివారం జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల హనుమకొండ యూనిట్ 1, 2 ల ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ దామెర పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రారంభ శిబిర సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ ఎం.జ్యోతి వరలక్ష్మి దేవి, విశిష్ట అతిథులుగా జి. కల్పన, ఎంపీడీవో దామెర, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎల్.రాజేందర్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు హెడ్మాస్టర్ దామెర, కెవి. రంగాచారి ఎంపిఓ దామెర, బి మనోహర్ విలేజ్ సెక్రటరీలు హాజరైనారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యూనిట్ టూ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్ ప్రవీణ్ కుమార్ ఏడు రోజుల ప్రత్యేక శిబిర కార్యక్రమం వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ సమావేశ ముఖ్య అతిథి గా విచ్చేసిన దామెర మండల తాహసిల్దార్ ఎం. జ్యోతి వరలక్ష్మి దేవి మాట్లాడుతూ.. జాతీయ సేవ పథకం నిర్వహించే శిబిరాల ద్వారా విద్యార్థులకు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఇలాంటి శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. దామెర గ్రామాన్ని ఎంచుకొని ఏడు రోజులు సామాజిక సేవ చేయడానికి ముందుకొచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ సమాజ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథి గా విచ్చేసిన దామెర మండల ఎంపీడీవో జి. కల్పన మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న రుగ్మతలను రూపుమాపడానికి ముందుకు రావడం హర్షనీయమని ఏడు రోజులు గ్రామీణ మరియు సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగించుకొని జీవితంలో ఉన్నతంగా రాణించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది, ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో లీగల్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు




**శాయంపేట సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** న్యాయ సలహాలు సంప్రదింపుల కోసం మండలంలోని తహరాపూర్ కొప్పుల గ్రామాలలో లీగల్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా జడ్జి పట్టాభి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్ లో ప్యారా లీగల్ వాలంటరీ ఉంటారని వీరికి సమస్యలు పరిష్కరించడానికి తర్ఫీదు ఇస్తామని అన్నారు. వారంలో రెండు సార్లు బుధ శుక్రవారం రోజులలో లీగల్ సర్వీస్ సెంటర్ కు వస్తారని అన్నారు. లా కు సంబంధించిన సమస్యలు చెప్పుకోవచ్చు అని అన్నారు. ఉచితంగా ప్రభుత్వం తరపున లాయర్ ను నియమించి వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శరత్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భద్రయ్య,ఎసిపి సతీష్ బాబు, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఫణీంద్ర,ఏవో గంగా జమున, ఎంపీ ఓ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## వల్భాపూర్ గ్రామపంచాయతీ

# కార్యాలయం ముట్టడి

**పంచాయతీ కార్యదర్శి పి.ఎస్. నవీన్ రెడ్డికి వినతిపత్రం**

**మండల వికలాంగుల అధ్యక్షులు శ్రీనివాసరావు**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ముట్టడించారు. ఆసరా పింఛన్లను పెంచాలని, నూతన దరఖాస్తులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శి పి.ఎస్. నవీన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. వికలాంగులకు నెలకు రూ.6,000, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు,నేత గీత, బీడీ కార్మికులకు రూ.4,000, పూర్తి కండరాల చేనేత కలిగిన వారికి రూ.15,000 పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అంబాల సంపత్ మాదిగ, ఎల్కతుర్తి మండల వికలాంగుల అధ్యక్షులు శ్రీనివాసరావు,అంబాల రవి, అంబాల సంతు, ఉడుత సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేకుల షెడ్డు నిర్మాణం

**హనుమకొండ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**



సమాజానికి ఉపయోగపడే అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ (జీటీఏఎస్) అమెరికా వారి సౌజన్యంతో నవ్య శ్రీ మనో వికాస కేంద్రంలో మానసిక వికలాంగులు (ఐడి ) గల పిల్లల కోసం రేకుల షెడ్డు నిర్మాణ చేసి సంస్థ వారు సహాయం అందించారు. జీటీఈ ఎస్ టీం సహకారంతో నూతన షెడ్డు నిర్మించబడింది. ముఖ్య అతిథి డాక్టర్ బత్తిని జీవన్ – ప్రవలిక చేతుల మీదుగా రేకుల షెడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా నవ్య శ్రీ మనో వికాస కేంద్రం ప్రెసిడెంట్ కందకట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. మానసిక వికలాంగుల విద్యార్థుల అవసరాల కోసం షెడ్డు నిర్మాణానికి సహకరించిన జీ ఏ టీ ఈ ఎస్ టీం, డాక్టర్ జీవన్ బత్తిని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేగరాజు, నాగరాజు, మాధవి, చైతన్య, సుశ్మిత, భారతి, సునీత తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## హన్మకొండ రాంనగర్ లో ఎమ్మెల్యే,మేయర్,కమిషనర్ పర్యటన..

**రోడ్డు వెడల్పు,సైడ్ డ్రైనేజీ పరిశీలన.**

**వేయిస్తంభాల దేవాలయ ఆవరణలో ఎంగిలి పూల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలన**

**హన్మకొండ 20 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).**



హనుమకొండ,52 వ డివిజన్. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ రాం నగర్ (పోలీస్ పరేడ్ గ్రౌండ్ వెనకాల)లో శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్, గుండు సుధారాణి,నగర కమిషనర్ శ్రీ చాహత్ బాజ్ పాయ్ పర్యటించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ పక్క నుంచి చాలా కాలనీలకు అనుసంధానంగా ఉండే రోడ్డు కొరకు నిర్మాణం,సైడ్ డ్రైనేజీ వేడెల్పు కార్యక్రమం పై క్షేత్ర స్థాయిలో కాలనీలో పర్యటిస్తూ పరిశీలించారు. అనంతరం వేయి స్తంభాల దేవాలయ ఆవరణలో జరుగుతున్న ఎంగిలి పూల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు.రేపు పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆడటానికి వస్తారని ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారం చెరువులో చేపలు పంపిణీ చేయాలి

**భీమదేవరపల్లి ,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**
మండలంలోని ధర్మారం గ్రామంలో గల చెరువులో వెంటనే చేపల ను పంపిణీ చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు నూనె సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాంబయ్య విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చెరువులలో నీరు సమృద్ధిగా చేరడం వల్ల మత్స్య కార్మికులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని చెరువులలో చేప పిల్లలను వేయాలని ఆయన కోరారు. చేప లు జీవనాధారంగా బతుకుతున్న మత్స్య కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు.

## పండుగ తేదీలను ప్రకటించిన కమిషనర్ సుష్మ

**పరకాల, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలను వేద పండితుల సూచనల మేరకు పండుగ తేదీలను ప్రకటించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కే .సుష్మ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సుష్మ మాట్లాడుతూ 21వ తేదీ ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ, 29వ సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న విజయదశమి పండుగలను జరుపుకొనుటకు వేద పండితులు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఈ తేదీలలో పండుగలు జరుపుకోవాలని తెలిపారు అనంతరం మున్సిపల్ కమిషనర్ సుష్మ పట్టణ ప్రజలకు ,ముందస్తుగా ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహారాష్ట్ర ఐపీఎస్ అధికారి రజినీకాంత్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు

**హన్మకొండ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**



మహారాష్ట్ర రాష్ట్ర దూండ్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఐపీఎస్ అధికారి రజినీకాంత్ శనివారం కుటుంబ సమేతంగా హన్మకొండలోని శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారి సేవలలో పాల్గొన్న అనంతరం దేవాలయ వేదపండితులు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది మారోజు రామకృష్ణ, ఆరోగ్యశ్రీ మేనేజర్ రాజీవ్, టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ బండారి జనార్దన్ గౌడ్, పమ్మి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల ముందు వికలాంగులు, పెన్షన్దారులు ధర్నా

**గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం**



**భీమదేవరపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి:**
వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, వి హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు కొంద్ర సత్యం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగు రూ. 6 వేలు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు ,నేత, గీత కార్మికులకు తోపాటు ఇతర పెన్షన్ దారులకు రూ .4 వేలు పెన్షన్ పెంచాలని ప్రభుత్వం పైడిమాండ్ చేశారు. నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమైనారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం వృద్ధులు వితంతులు తో పాటు ఇతర పెన్షన్ దారులకు నాలుగేళ్ల పూర్తిస్థాయి వైకల్యం కలిగిన వారికి రూ. 15 వేల పెన్షన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు వృద్ధులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ పి ఎస్ నాయకులు పెండ్యాల కుమారస్వామి, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు రంగు సంపత్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, పూన కుమారస్వామి, కుమారస్వామి వెంకటరాజ్యం, సదానందం, కనుకయ్య ,బైరు కుమారస్వామి, జయరాజు, గంగారపు కవిత తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి):**
హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాల న్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం..

**చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే**



**పరకాల, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి):**
బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి అన్నంపెట్టే రైతన్నలను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఛీ కొడుతున్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన రైతు కళ్యాణపు రాజమొగిలి(రవి) యూరియా కోసం వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనగా తీవ్రగాయాలపాలై హనుమకొండలోని ప్రయివేటు హాస్పిటల్లలో చికిత్స పొందుతున్న ఆయనను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారు పరామర్శించారు. ఈ సందర్భంగా రవి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ..రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని విమర్శించారు.పులిగిల్ల గ్రామానికి చెందిన రైతులకు వరికోలు గ్రామంలో టోకెన్లు ఇవ్వడమేంటి..అక్కడ టోకెన్ తీసుకొని పరకాలలో సొసైటీలో యూరియా ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఎలాగైనా పంటలను దక్కించుకోవాలనే ఆరాటంతో యూరియా కోసం బయలు దేరిన రైతులను రోడ్డు ప్రమాదాలపాలై ప్రాణాలు కోల్పోతున్న మొద్దు నిద్రలో ఈ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి సంఘటనలకు తావులేదన్నారు.రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచిన ఘనత కేసిఆర్ అన్నారు. రైతులెవరూ అధైర్య పడొద్దని, ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి యూరియా తెచ్చుకుందామని అన్నారు. మీకు అండగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందని అన్నారు. పరకాల ఆర్టీసీ డీఎం, అగ్రికల్చర్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ప్రమాదంలో కాలువిరిగిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.